# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ ఆదివారం 15-1-2023 RNI No.52865/93·Postal No\.H/SD/258/2021-2023 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :29 సంచిక: 120 పేజీలు:6 వెల: రూ.1/-


## ప్రతి కుటుంబం సిరి సంపదలతో తుల తూగాలి.. సీఎం కేసీఆర్

తెలంగాణలో ఒకప్పుడు సాగు దండ అన్నారని ..ఇప్పుడు అదే సాగు పండగ అయిందని చెప్పారు సీఎం కేసీఆర్. వ్యవసాయంలో తెలంగాణ రాష్ట్రం సాధించిన ప్రగతి యావత్ దేశానికే మార్గదర్శకమని అన్నారు. దేశ వ్యాప్తంగా వ్యవసాయం పండగ అయినప్పుడే సంపూర్ణ సంక్రాంతి అని చెప్పారు. వ్యవసాయరంగంలో సమూలమైన మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందని అన్నారు. దేశ, రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. మకర సంక్రాంతిని ప్రజలంతా సుఖసంతోషాలతో నిర్వహించుకోవాలని ఆయన ఆకాంక్షించారు. పంటపొలాల నుంచి ధాన్యం ఇంటికి చేరుకునే సమయంలో జరుపుకునే పండుగ సంక్రాంతి అని? భూతల్లికి రైతులు కృతజ్ఞతలు తెలుపుకునే రోజని చెప్పారు. తెలంగాణ పల్లెలు పచ్చని పంటపొలాలతో సంక్రాంతి శోభను సంతరించుకున్నాయని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ప్రతి కుటుంబం సిరిసంపదలతో తులతూగాలని అన్నారు.

## శబరిమలలో మకరజ్యోతి దర్శనం..



హైదరాబాద్, జనవరి 14: శబరిమలలో మకరజ్యోతి దర్శనం ఇచ్చింది. పొన్నంబలమేడు నుంచి భక్తులకు మూడుసార్లు మకరజ్యోతి దర్శనమిచ్చింది. మకరజ్యోతిని అయ్యప్ప భక్తులు వీక్షించారు. మకరజ్యోతి దర్శనానికి లక్షలాది మంది అయ్యప్ప భక్తులు తరలివచ్చారు. అయ్యప్ప నామస్మరణతో శబరి గిరులు మార్మోగాయి. ప్రతి ఏడాది జనవరి 14వ తేదీన శబరిమలలో మకరజ్యోతి దర్శనం ఇస్తున్న సంగతి తెలిసిందే. పొన్నంబలమేడు శబరికి 4 కిలోమీటర్ల దూరంలో ఉంది.

## శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఏనుగు మనోహర్ రెడ్డి



రాజన్న సిరిసిల్ల, జనవరి 14: (నేటినిజం ప్రతినిధి): చందుర్తి మండలం మాల్యాల గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాసం మరియు సంక్రాంతి శుభాకాంక్షలు సందర్భంగా నిర్వహించిన గోదాదేవి రంగనాథ స్వామి కల్యాణ మహోత్సవంలో బిఆరెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేసి వెంకటేశ్వర స్వామి కల్యాణాన్ని తిలకించారు.అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సలువతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా ఏనుగు మనోహర్ రెడ్డి మాట్లాడుతూ. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణన్నీ అంగరంగ వైభవంగా నిరవహించడం చాలా సంతోసకరమని అన్నారు.ఆ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలతో ప్రజాలందరు సుఖసంతోషాలతో ఉండాలని వెడుకున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో,గ్రామ సర్పంచ్ లక్ష్మీ నారాయణ,

ఉప సర్పంచ్ శ్రీనివాస్,ఎంపిటిసి అబ్రహం,సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాస్,ప్యాక్స్ చైర్మన్ తిప్పని శ్రీనివాస్,బిఆరెస్ మండల అధ్యక్షుడు మ్యాకాల ఎల్లయ్య,నాయకులు ఇర్లపల్లి రాజు,బైరగొని రమేష్,ఎన్నాం శ్రీకాంత్,కొడగంటి నితిన్,గొల్లపల్లి జగదీష్,లోక గణేష్,దేశవెట్టి సతీష్.తదితరులు పాల్గొన్నారు.....

## బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో మోటార్ సైకిల్ ర్యాలీ

రాజన్న సిరిసిల్ల, జనవరి 14: (నేటినిజం ప్రతినిధి): బీఎస్పీ పార్టీ అధినేత. మాజీ ముఖ్యమంత్రి మాయవతి జన్మదినం సందర్భంగా చందుర్తి మండలంలో బిఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో శనివారం మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. చందుర్తి మండల అధ్యక్షులు కోరుట్ల రమేష్ ఆధ్వర్యంలో మండలంలో బండపల్లి గ్రామం నుండి ర్యాలీ ప్రారంభమై చందుర్తి .లింగంపేట గ్రామాల మీదుగా రుద్రంగికి చేరింది. ఈ సందర్భంగా మండలాధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ఆదేశాల మేరకు మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. ఆదివారం చందుర్తి మండల కేంద్రంలో మాయావతి జన్మదిన వేడుకలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి పార్టీ ఉపాధ్యక్షులు పసుల రవీందర్. ప్రధాన కార్యదర్శి ముదిగంపల్లి రాములు. కోశాధికారి బాబు తదితరులు పాల్గొన్నారు,








## మూడు రోజులు ఆనందంగా జరుపుకునే పండుగ సంక్రాంతి: మంత్రి తలసాని



హైదరాబాద్, జనవరి 14: రాష్ట్ర ప్రజలందరికి మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి అంటే పాడి పంటలతో రైతన్న సంతోషంగా ఉండే సమయమని చెప్పారు. మూడు రోజులపాటు ఆనందంగా జరుపుకునే పండుగ అని, ఆడవడుచులు రంగురంగుల ముగ్గులతో గొప్పగా జరుపుకుంటారని తెలిపారు. అబ్బాయిలంతా గాలిపటాలతో వేడుకలు చేసుకుంటారని చెప్పారు. హైదరాబాద్ పీపుల్స్ ప్లాజాలో ఘనంగా కైట్ ఫెస్టివల్ నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు పతంగులు పంచారు. అనంతరం మాట్లాడుతూ.. పండుగపూట రాష్ట్ర ప్రజలంతా సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నానని చెప్పారు.

చిన్నప్పుడు అందరం కలిసి పతంగుల పండుగ జరుపుకునేవాళ్లమని గుర్తుచేసుకున్నారు. ఇప్పుడు పండుగ వచ్చిన సందడి కనిపించడం లేదన్నారు. విదేశీ కల్చర్ వచ్చేసిందని, మన సంస్కృతిని ఇప్పటి పిల్లలకు తెలిసేలా చేయాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. మన పండుగలను కొనసాగించే పరంపరను ముందుకు తీసుకెళ్లాలని చెప్పారు. పతంగుల పండుగను రెండు రోజులపాటు జరుపుకునేలా ఏర్పాట్లు చేశామన్నారు.

## పారిశ్రామిక పురోగతికి సహకరించాలి.. నిర్మలా సీతారామన్‌కు కేటీఆర్ లేఖ

హైదరాబాద్, జనవరి 14: కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ లేఖ రాశారు. పారిశ్రామిక పురోగతికి కేంద్రం సహకరించాలని కేటీఆర్ కోరారు. తెలంగాణ వంటి రాష్ట్రాలకు సహకరిస్తే దేశానికి సహకరించినట్లే అని పేర్కొన్నారు. ఎనిమిదేండ్లలో దేశ పారిశ్రామిక రంగంలో తెలంగాణ కీలకం అని చెప్పారు. తెలంగాణ పారిశ్రామిక ప్రాజెక్టులకు జాతీయ ప్రాధాన్యత ఉందన్నారు. జహీరాబాద్ నిమ్జ్‌లో మౌలిక సదుపాయాల కల్పన కోసం, హైదరాబాద్ – వరంగల్ పారిశ్రామిక కారిడార్‌కు కూడా నిధులు ఇవ్వాలని కోరారు. హైదరాబాద్ ? నాగ్‌పూర్ పారిశ్రామిక కారిడార్‌కు ఆర్థిక సాయం చేయాలన్నారు.

హైదరాబాద్ – విజయవాడ పారిశ్రామిక కారిడార్ అభివృద్ధికి నిధులు ఇవ్వాలన్నారు. జడ్చర్ల పారిశ్రామిక పార్కులో ఉమ్మడి వ్యర్థాల శుద్ధి కేంద్రం ఏర్పాటు చేస్తామన్నారు. బ్రౌన్ ఫీల్డ్ మాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్లు మంజూరు, అప్‌గ్రేడేషన్ చేయాలన్నారు. ఆదిలాబాద్ సీసీఐ యూనిట్‌ను పునరుద్ధరించాలని సూచించారు. హైదరాబాద్‌లో నేషనల్ డిజైన్ సెంటర్ ఏర్పాటు చేయాలన్నారు. హైదరాబాద్ ఫార్మాసిటీకి బడ్జెట్‌లో నిధులు కేటాయించాలన్నారు. చేనేత రంగానికి జీఎస్టీ మినహాయించాలని సూచించారు. ఐటీఐఆర్ లేదా సమాన ప్రాజెక్టు ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలో పరిశ్రమలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించాలన్నారు. ఎనిమిదేండ్లుగా కేంద్రానికి విజ్ఞప్తి చేసినా ఫలితం లేదని కేటీఆర్ తెలిపారు.

## వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ప్రాంతీయ పార్టీలే ప్రధాన పాత్ర

### – నోబెల్ అవార్డు గ్రహీత, ప్రముఖ ఆర్థికవేత్త అమర్త్యసేన్



న్యూ డిల్లీ జనవరి 14 (ఎక్స్ ప్రెస్ న్యూస్);వచ్చే ఏడాది జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ప్రాంతీయ పార్టీలే ప్రధాన పాత్ర పోషిస్తాయని నోబెల్ అవార్డు గ్రహీత, ప్రముఖ ఆర్థికవేత్త అమర్త్యసేన్ తేల్చి చెప్పారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీని ఎదుర్కొనేందుకు ఉమ్మడి కూటమి ఏర్పాటు కావాలని కాంగ్రెస్ పార్టీ, నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ), యునైటెడ్ జనతాదళ్ (జేడీయూ)లతోపాటు పలు పార్టీల నేతలు పిలుపునిచ్చారని గుర్తు చేశారు. ద్విముఖ పోటీలతో 2024 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని ఓడించవచ్చునని ఆ పార్టీల నేతలు ఉద్ఘాటించారని పీటీఐకి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో అమర్త్యసేన్ చెప్పారు. భారత (తెలంగాణ) రాష్ట్ర సమితి అధినేత, తెలంగాణ సీఎం కేసీఆర్, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ, ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ సారధ్యంలో 2019 ఎన్నికల్లో బీజేపీకి వ్యతిరేకంగా ఫెడరల్ ఫ్రంట్ ఏర్పాటు చేశారని గుర్తు చేశారు.

**భారత్ విజన్‌ను గణనీయంగా దెబ్బతీసిన బీజేపీ**

‘భారత్ విజన్‌ను బీజేపీ గణనీయంగా దెబ్బ తీసింది. భారత్ అంటే హిందీ మాట్లాడే హిందూ ఇండియా అనే సంకుచిత భావాన్ని బలంగా తీసుకెళ్తున్నది. భారత్‌లో బీజేపీకి ప్రత్యామ్నాయం లేకపోతే అది బాధాకరం‘ అని అమర్త్యసేన్ ఆవేదన వ్యక్తం చేశారు. ‘ఒకవేళ బీజేపీ చూడటానికి బలంగా, శక్తిమంతంగా కనిపిస్తున్నా.. దాన్ని ఢీ కొట్టేందుకు చాలా బలహీనతలు ఉన్నాయి. ఇతర రాజకీయ పార్టీలు నిజంగా కష్టపడి పని చేస్తే బీజేపీని ఢీ కొట్టగలవని భావిస్తున్నా. బీజేపీని అధికారం నుంచి దించివేసేందుకు దాని ప్రత్యర్థి పార్టీలు కలిసి పని చేస్తాయా? అన్న సంగతి నాకు తెలియదు‘ అని పేర్కొన్నారు.

**సమాజ్‌వాదీ పార్టీ తీరుపై సందేహాలు**

‘నాకు తెలిసినంత వరకు ప్రాంతీయ పార్టీలు ముఖ్యం అన్నది స్పష్టం. డీఎంకే ముఖ్యమైన పార్టీ అనుకుంటున్నా. తృణమూల్ కాంగ్రెస్ పార్టీ తప్పనిసరిగా ముఖ్యమే. బీజేపీకి వ్యతిరేకంగా సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) కొంత వరకు నిలబడుతున్నది. ఇలా ఎస్పీ ఎంత వరకు నిలబడు తుందో చెప్పలేం. మొత్తం భారత్‌పై ‘హిందువుల మార్గదర్శకత్వం‘ అనే విజన్‌తో వెళుతున్న బీజేపీని ఏ పార్టీ ఎదుర్కోలేకపోతే 2024 ఎన్నికల్లో అది పొరపాటవుతుంది‘ అని అమర్త్యసేన్ స్పష్టం చేశారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల పోరులో ప్రాంతీయ పార్టీలు ముఖ్యమని పేర్కొన్నారు.

**వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సందేహాస్పదమే**

2024 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం సందేహమేనని అమర్త్యసేన్ పేర్కొన్నారు. బలహీన పడిన పార్టీగా భావిస్తున్నా.. దేశమంతటికీ అఖిల భారత స్థాయి విజన్ అందించగల పార్టీ కాంగ్రెస్ ఒక్కటేనన్నారు. ‘కాంగ్రెస్ బలహీనపడినట్లు కనిపిస్తున్నది. ఎంతమంది కాంగ్రెస్‌పై ఆధార పడతారో నాకు తెలియదు. మరే ఇతర పార్టీల కంటే కూడా మరోవైపు కాంగ్రెస్ పార్టీ మాత్రమే అఖిల భారత విజన్ అందించగలదు. కానీ, ఆ పార్టీలోనే విభేదాలు ఉన్నాయి‘ అని అన్నారు.

## తెలుగు రాష్ట్రాల మధ్య పరుగులు పెట్టనున్న ‘వందేభారత్’



**–15వ తేదీ ఉదయం 10: 30 గంటలకు వర్చువల్‌గా ప్రధాని మోదీ చేతులమీదుగా ప్రారంభం**

**–ఆదివారం మినహా వారంలో ఆరు రోజుల పాటు ప్రయాణికులకు అందుబాటులో రైలు**

**– కేవలం ఎనిమిది గంటల్లో విశాఖ నుంచి హైదరాబాద్‌కు**

**–ఎగ్జిక్యూటివ్ చైర్ కార్ ఛార్జీ విశాఖపట్నం నుంచి సికింద్రాబాద్ వరకు –రూ. 3,170**

**– ఏసీ చైర్ కార్ ఛార్జీవిశాఖపట్నం నుంచి సికింద్రాబాద్ వరకు – రూ. 1,720**

హైదరాబాద్, జనవరి 14:తెలుగు రాష్ట్రాల మధ్య ‘వందేభారత్’ పరుగులు పెట్టనుంది. ఈ సెమీ హైస్పీడ్ రైలు ఈ నెల 15వ తేదీ (ఆదివారం) ఉదయం 10: 30 నిమిషాలకు ప్రధాని మోదీ వర్చువల్‌గా ఈ రైలును ప్రారంభించనున్నారు. సికింద్రాబాద్ నుంచి రైలు బయలుదేరి.. రాత్రి 8:45 గంటలకు విశాఖ రైల్వే స్టేషన్‌కు చేరుకుంటుంది సంక్రాంతి సందర్భంగా సికింద్రాబాద్–విశాఖపట్నం మధ్య ఈ రైలు ప్రజలకు అందుబాటులోకి రానుంది. అయితే ఈ రైలు 16వ తేదీ అంటే సోమవారం నుంచి ప్రయాణికులకు పూర్తిస్థాయిలో అందుబాటులోకి రానుంది.

ఆదివారం మినహా వారంలో ఆరు రోజుల పాటు ఈ రైలు ప్రయాణికులకు సేవలందిస్తుంది.

విశాఖ నుంచి బయలుదేరే వందే భారత్ రైలు (రైలు నంబర్ 20833) ప్రతి రోజూ ఉదయం 5:45 గంటలకు ప్రారంభమవుతుంది. మధ్యాహ్నం 2.15 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. అంటే కేవలం ఎనిమిది గంటల్లో విశాఖ నుంచి హైదరాబాద్ చేరుకోవచ్చన్నమాట.

ఇక, తిరుగు ప్రయాణంలో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో (రైలు నంబర్ 20834) మధ్యాహ్నం 3గంటకు ప్రారంభమై.. రాత్రి 11:30 గంటలకు విశాఖ చేరుకుంటుంది. మధ్యలో వరంగల్, ఖమ్మం, విజయవాడ, రాజమండ్రి స్టేషన్లలో మాత్రమే ఈ రైలు ఆగుతుంది.

వందే భారత్ రైల్లో మొత్తం 16 బోగీలు ఉంటాయి. ఇందులో 14 ఏసీ చైర్ కార్లు కాగా, రెండు బోగీలు ఎగ్జిక్యూటివ్ ఏసీ కార్ కోచ్‌లు. ఎగ్జిక్యూటివ్ ఏసీ కార్ కోచ్‌లో 104 సీట్లు ఉంటాయి.

ఇక ఎకానమీ క్లాస్‌లో 1,024 సీట్లు ఉంటాయి. మొత్తంగా ఈ రైలులో ఒకేసారి 1,128 మంది ప్రయాణం చేయొచ్చు.

**ఈ స్టేషన్లలో తొలి రోజు మాత్రమే ఆగనున్న వందేభారత్..**

మధ్యలో ఈ రైలు 21 స్టేషన్లలో ఆగనుంది. చర్లపల్లి, భువనగిరి, జనగామ, ఖాజీపేట్, వరంగల్, మహబూబాబాద్, డోర్నకల్, ఖమ్మం, మధిర, కొండపల్లి, విజయవాడ, నూజివీడు, ఏలూరు, తాడేపల్లిగూడెం, నిడదవోలు, రాజమండ్రి, ద్వారపూడి, సామర్లకోట, తుని, అనకాపల్లి, దువ్వాడ స్టేషన్లలో ఆగుతుంది. ప్రారంభించిన తొలి రోజు మాత్రమే ఈ స్టేషన్లలో ఆగుతుంది.

**ఛార్జీల వివరాలు..**

**ఏసీ చైర్ కార్ ఛార్జీ**

విశాఖపట్నం నుంచి సికింద్రాబాద్ వరకు – రూ. 1,720

విశాఖపట్నం నుంచి రాజమండ్రికి – రూ. 625

–విశాఖపట్నం నుంచి విజయవాడ జంక్షన్ వరకు – రూ. 960

–విశాఖపట్నం నుంచి ఖమ్మం వరకు – రూ. 1,115

–విశాఖపట్నం నుంచి వరంగల్ – రూ. 1,310

–సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నం వరకు – రూ. 1,665

–సికింద్రాబాద్ నుంచి రాజమండ్రికి – రూ. 1,365

సికింద్రాబాద్ నుంచి విజయవాడ జంక్షన్ వరకు –రూ. 905

సికింద్రాబాద్ నుంచి ఖమ్మం వరకు– రూ. 750

–సికింద్రాబాద్ నుంచి వరంగల్ – రూ. 520

**ఎగ్జిక్యూటివ్ చైర్ కార్ ఛార్జీ**

–విశాఖపట్నం నుంచి సికింద్రాబాద్ వరకు – రూ. 3,170

–విశాఖపట్నం నుంచి రాజమండ్రికి – రూ. 1,215

–విశాఖపట్నం నుంచి విజయవాడ జంక్షన్ వరకు – రూ. 1,825

–విశాఖపట్నం నుంచి ఖమ్మం వరకు – రూ. 2,130

–విశాఖపట్నం నుంచి వరంగల్ – రూ. 2,540

–సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నం వరకు – రూ. 3,120

–సికింద్రాబాద్ నుంచి రాజమండ్రికి – రూ. 2,485

–సికింద్రాబాద్ నుంచి విజయవాడ జంక్షన్ వరకు ? రూ. 1,775

–సికింద్రాబాద్ నుంచి ఖమ్మం వరకు – రూ. 1,460

## రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా భోగి వేడుకలు



హైదరాబాద్, జనవరి 14:రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు భోగి పండుగను ఘనంగా జరుపుకుంటున్నారు. పల్లెలు, పట్టణాల్లో భోగి మంటల కాంతులు విరజిమ్ముతున్నాయి. తమ కష్టాలను తొలగించాలని ప్రజలు అగ్ని దేవుడిని ప్రార్థిస్తున్నారు. తెల్లవారుజాము నుంచే భోగి మంటలతో ఇండ్ల ముందు రంగురంగుల ముగ్గులు వేస్తూ చిన్నాపెద్దా సందడి చేస్తున్నారు. హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి మలేషియా టౌన్‌షిప్‌లో భోగి వేడుకలను వైభవంగా నిర్వహిస్తున్నారు.

ఇక కేబీఆర్ పార్క్ వద్ద భారత్ జాగృతి ఆధ్వర్యంలో భోగి వేడుకలు నిర్వహిస్తున్నారు. ఈకార్యక్రమంలో జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, గంగిరెద్దుల ఆటలు అందరినీ అలరించాయి.

సాధారణంగా చలికాలం కాబట్టి వెచ్చదనం కోసం భోగి మంటలు వేస్తారని భావిస్తారు. కానీ ఇది వెచ్చదనం కోసం మాత్రమే కాదు, ఆరోగ్యం కోసం కూడా. ధనుర్మాసం నెలంతా ఇంటి ముందు పెట్టిన గొబ్బెమ్మలను పిడకలుగా చేస్తారు. వాటినే ఈ భోగి మంటలలో వాడుతారు. ఆవుపేడతో చేసిన పిడకలని కాల్చడం వల్ల గాలి శుద్ధి అవుతుంది. సూక్ష్మక్రిములు నశించి, ఆక్సిజన్ గాలిలోకి అధికంగా విడుదలవుతుంది. దీనిని పీల్చడం ఆరోగ్యానికి మంచిది. చలికాలంలో అనేక వ్యాధులు ప్రబలుతాయి. ముఖ్యంగా శ్వాసకు సంబంధించిన అనేక రోగాలు పట్టి పిడిస్తాయి. భోగి మంటల నుంచి వచ్చే గాలి వాటికి ఔషధంగా పని చేస్తుంది. భోగి మంటల్లో రావి, మామిడి, మేడి మొదలైన ఔషధ చెట్ల కలప, ఆవు నెయ్యి వేస్తారు. ఈ ఔషధ మూలికలను ఆవు నెయ్యి, ఆవు పిడకలని కలిపి కాల్చడం వల్ల విడుదల అయ్యే గాలి అతి శక్తివంతమైంది. ఇది ఒకరకంగా అగ్ని దేవుడికి ఆరాధన, మరోరకంగా గాలిని శుద్ధి చేస్తూ వాయుదేవునికి ఇచ్చే గౌరవం కూడా.

ఇక దక్షిణాయనానికి చివరి రోజుగా భోగిని భావిస్తారు. అందుకే దక్షిణాయనంలో పడ్డ కష్టాలు, బాధలను భోగి మంటల రూపంలో అగ్ని దేవుడికి సమర్పించి రాబోయే ఉత్తరాయణ కాలంలో సుఖసంతోషాలను ప్రసాదించాలనే పరమార్థమే భోగి పండుగ విశిష్టత. అంతేకాదు ఈ భోగి పండుగ వస్తూవస్తూ సంవత్సరానికి సరిపడా ధాన్యాన్ని వెంటతెస్తుంది.. భోగ భాగ్యాలు ప్రసాదించే పండుగతోనే సంబురాలు మొదలవుతాయి.

## ఫిబ్రవరి 2న భూమి సమీపంలోకి ఆకుపచ్చ తోకచుక్క

న్యూ డిల్లీ జనవరి 14 (ఎక్స్ ప్రెస్ న్యూస్);సూర్యుడి బాహ్యకక్ష్యలో పరిభ్రమించే ఈ ఆకుపచ్చ తోకచుక్క సూర్యుడి చుట్టూ ఒకసారి చుట్టి రావడానికి 50 వేల సంవత్సరాలు పడుతుంది. అందుకే ఇది భూమికైనా, సూర్యుడికైనా 50 వేల సంవత్సరాలకు ఒక్కసారి మాత్రమే చేరువగా వస్తుంది. సూర్యుడి సమీపంగా వచ్చినప్పుడే, భూమికి కూడా సమీపం నుంచి వెళ్తుంది. జనవరి 12న సూర్యుడికి సమీపంలోకి రాగా, వచ్చే ఫిబ్రవరి 2న భూమి సమీపంలోకి రాబోతున్నది. ఆరోజు పగలు అయితే బైనాక్యులర్‌ల సాయంతో, రాత్రిపూట అయితే ఏ పరికరాన్ని ఉపయోగించకుండానే ఈ తోకచుక్కను వీక్షించవచ్చని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

**2022 మార్చిలో కనిపెట్టిన శాస్త్రవేత్తలు**

ఈ అరుదైన ఆకుపచ్చ తోకచుక్క భూమిని సమీపిస్తున్నట్లు 2022 మార్చిలోనే జూపిటర్ సమీపంలో ఉండగా అమెరికా అంతరిక్ష శాస్త్రవేత్తలు కనిపెట్టారు. దీనికి నాసా అ/2022 ఇ3 (జిటిఎఫ్) అని పేరు పెట్టారు. ఇది గతంలో 50,000 సంవత్సరాల క్రితం నియోలిథిక్ మానవుల కాలంలో భూమికి దగ్గరగా వచ్చిందని నాసా సైంటిస్టులు చెబుతున్నారు. ఈ తోకచుక్క తిరిగే కక్ష్యలో సూర్యుడి సమీప బిందువు 1.4 మిలియన్ మైళ్ల దూరంలో ఉన్నదని, జనవరి 12న గ్రీన్ కామెట్ ఆ బిందువును దాటేసిందని తెలిపారు.

**మంచుపదార్థం మండటంవల్లే తోక**

కాగా, ఈ తోకచుక్క సూర్యుడికి సమీపానికి వచ్చినప్పుడు దానిలోని పదార్థస్వభావంవల్ల సూర్యకాంతిలో ఆకుపచ్చ రంగులో కనిపిస్తుందని నాసా శాస్త్రవేత్తలు చెప్పారు. భూమికి సమీపంలోకి రాగానే ఈ ఆకుపచ్చ తోకచుక్కలోని హిమపదార్థం మండటంవల్ల దాని వెనుకలో తెల్లని రంగులో పొడవైన తోక ఏర్పడుతుందని తెలిపారు. మరి ఫిబ్రవరి 2న ఈ తోకచుక్కను వీక్షించే అరుదైన అవకాశాన్ని వదులుకోకండి. ఇప్పుడు మిస్సైతే మళ్లీ 50 వేల ఏండ్ల తర్వాతనే ఈ గ్రీన్ కామెంట్ దర్శనమిచ్చేది.

## ముగ్గుల పోటీలలో గెలుపొందిన మహిళలకు బహుమతులు ప్రదానం....

రాజన్న సిరిసిల్ల, జనవరి 14: (నేటినిజం ప్రతినిధి): సంక్రాంతి,భోగి పండగలు పురస్కరించుకొని వేములవాడ పట్టణంలో మైవేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించడం జరిగింది,ఈ సందర్భంగా ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలు వారి ఇంటి ముందు వేసిన ముగ్గులు పరిశీలించి విజేతలను ఎంపిక చేయడం జరిగింది,ఈ పోటీలో 68 మహిళలు పాల్గొనగా ప్రథమ బహుమతి మామిడ్ల మానస నగదు 2500,ద్వితీయ బహుమతి మారం స్వప్న నగదు 1500,తృతీయ బహుమతి రుద్ర రవళి నగదు 1000,కన్సోలేషన్ బహుమతులు 10 మందికి అందజేయడం జరిగింది, బహుమతులకు సహకరించిన దాల్మియా సిమెంట్, స్నేహ మార్కెటింగ్ డీలర్ భాను ఏజన్సీస్ నగుబోతు రవీందర్ కు మై వేములవాడ ట్రస్ట్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు,ఈ సందర్భంగా మధు మహేష్,నగుబోతు రవీందర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సంక్రాంతి పురస్కరించుకుని మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుందని,ఎంతో ఉత్సాహంగా మహిళలు పాల్గొనడం జరిగిందని అన్నారు,ఈ కార్యక్రమంలో గొంగళ్ళ రవికుమార్,తాళ్లపల్లి ప్రశాంత్, బస్మాంగి బసవరాజ్,నాగుల చంద్రశేఖర్, ప్రతాప నటరాజ్, జూలపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.



# ఫీల్డ్ మార్షల్ కరియప్ప సేవలు అద్వితీయం

**(15 జనవరి 'భారత ఆర్మీ దినం' సందర్భంగా)**

15 జనవరి 1949 రోజున చివరి బ్రిటీష్ కమాండర్–ఇన్–ఛీఫ్ జనరల్ ఫ్రాన్సిస్ బుచ్చర్ నుండి భారత తొలి కమాండర్–ఇన్–ఛీఫ్‌గా ఫీల్డ్ మార్షల్ కె యం కరియప్ప భాద్యతలు చేపట్టిన శుభ వేళకు గుర్తుగా భారత ఆర్మీ 'భారత సేన దినోత్సవం (ఇండియన్ ఆర్మీ డే)' ఘనంగా జరుపుకోవడం ఆనవాయితీగా మారింది. ఈ పర్వదిన వేడుకలలో భాగంగా ఢిల్లీలోని ఆర్మీ ప్రధాన కార్యాలయం, దేశవ్యాప్తంగా విస్తరించిన అన్ని ఆర్మీ విభాగాల్లో ఘనంగా సాయుధ కవాతులు, ఆధునిక ఆయుధ సంపత్తి ప్రదర్శనలతో పాటు 'ఇండియా గేట్ – అమర్ జవాన్ జ్యోతి' వద్ద దేశం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు శ్రద్ధాంజల గటించడం పరిపాటిగా మారింది. 74వ ఆర్మీ డే–2022 ఉత్సవాల్లో భాగంగా వీరత్వం, అత్యంత ధైర్యసాహసాలు ప్రదర్శించిన సైనికులకు సాహస పురస్కారాలు (గాలంట్రీ ఆవార్డ్స్) ప్రదానం చేయడం, అసాధారణ సేవలు అందించిన భారత వీర సైనికులను గుర్తించడం సముచితంగా ఉంది.

దేశం ఎదుర్కొన్న సరిహద్దు పోరాటాలు, యుద్ధాలు, ఉగ్రవాదుల చొరబాట్లు, అంతర్గత ఘర్షణల్లో తమ అమూల్య ప్రాణాలను అర్పించిన భరతమాత ముద్దు బిడ్డలను గుర్తు చేసుకోవడం, శ్రద్ధాంజలి ఘటించడం, అమర జవాన్ల కుటుంబాలకు నీడగా ఉంటూ చేయూత ఇవ్వడం లాంటి పలు దేశ భక్తి కార్యక్రమాలను విధిగా పౌర సమాజం నిర్వహించాలి.

భారత సైనిక దళం:

క్రీస్తుకు పూర్వం 3300 – 1300 మధ్య కాలంలోనే భారత దేశం మిలటరీ సామర్థ్యాలను కలిగి ఉన్నది. అలెక్జాండర్ కాలం నుంచి మౌర్య, శాతవాహన, గుప్త, విజయనగర, చాళుక్య, చోళ రాజ్యాలు అవసర సమయాల్లో సైనిక బలగాలను వినియోగించడం జరిగింది. మొఘల్స్ కాలంలోనే ఆసియాలో యుద్ధాలు జరగడం, బ్రిటీష్ భారతంలో ఈస్ట్ ఇండియా కంపెనీ మిలటరీ బలగాలను పెద్ద ఎత్తున ఏర్పాటు చేయడం, భారత ప్రాంతీయ రాజులను ఓడించడంలో ఆర్మీ పాత్ర ఉన్నది. మె?దటి ప్రపంచ యుద్ధంలో ఒక మిలియన్ భారత సైన్యం పాల్గొనడం, 90,000 వరకు అమరత్వం పొందడం చూశాం. 1946లో స్వాతంత్ర్యం కోసం సిపాయిల తిరుగుబాటుతో పాటుగా పలువురు దేశభక్తిగల సైనికుల పదవి విరమణలు తృణప్రాయంగా జరిగాయి.

ఆధునిక అభేద్య భారత సేన:

భారత స్వాతంత్ర్యానంతరం 15 జనవరి 1949న దేశ ఆర్మీ మన అదీనంలోకి వచ్చింది. 1962లో ఇండో–చైనా యుద్ధం, 1971లో ఇండో–పాక్ యుద్ధం, 1999లో కార్గిల్ యుద్ధం లాంటివి భారత ఆర్మీ సత్తాను చాటాయి. 'సర్వీస్ బిఫోర్ సెల్ఫ్' అనే ఆదర్శ నినాదంతో భారత ఆర్మీ దేశ సమగ్రత, భద్రత, బాహ్య అంతర్గత శాంతి స్థాపనలో అద్వితీయ సేవలను అందిస్తున్నది. అత్యాధునిక భారత ఆర్మీకి చేదోడు వాదోడుగా నావికా, వైమానిక దళాలు దేశ రక్షణలో అసాధారణ సేవలను అందిస్తున్నాయి. భారత రాష్ట్రపతి సుప్రీమ్ కమాండర్‌గా భారత త్రివిధ దళాలు నిరంతరం దేశ సరిహద్దులను కాపాడడంలో చైనా, పాకిస్థాన్ లాంటి సరిహద్దు దేశాల కుటిల యత్నాలకు ధీటైన సమాధానాలు ఇవ్వడంలో తమ సత్తాను చాటుతూనే ఉన్నాయి. 01 ఏప్రిల్ 1895న బ్రిటీష్ ఇండియన్ ఆర్మీ, 26 ఫిబ్రవరి 1950న పూర్తి స్థాయిలో ఇండియన్ ఆర్మీ ఏర్పాటు చేయబడ్డాయి. నేడు ఇండియన్ ఆర్మీలో 12.37 లక్షల సైనిక సిబ్బంది, 9.6 లక్షల రిజర్వ్ బలగాలు ఎల్లవేళల సిద్ధంగా ఉన్నాయి. ఆర్మీ ఏవియేషన్ కోర్‌లో 315 ఏయిర్ క్రాఫ్టులు, ధృవ/చేతక్/ఛీతా హెలీకాప్టర్లు, అర్జున/అభయ్/టాటా కెస్ట్రెల్ ట్యాంకులు, అగ్ని/ క్రూజ్/ ప్రహార్/శౌర్య/నాగ్ లాంటి క్షిపణులు, యుద్ధ క్షేత్ర వాహనాలు, గన్స్ లాంటి అనేక అత్యాధునిక ఆయుధ సంపత్తితో శత్రు దేశాల వెన్నులో వణుకు పట్టిస్తున్నాయి.

భరత మాత సేవలో ప్రాణాలను సహితం తృణప్రాయంగా అర్పించే అత్యంత ధైర్యసాహసాలు కలిగిన భారత సేనల సేవలు అనిర్వచనీయం, అభినందనీయం. భారత సైనికుల అద్వితీయ పోరాట పటిమను ప్రస్తుతిస్తూ, వారి అనితరసాధ్య సాహస జీవితాలను ఆదర్శంగా తీసుకుంటూ, ప్రతి భారత పౌరుడు గుండెల నిండా దేశభక్తిని నింపుకుంటూ, మనసార 'జై జవాన్ ; జై కిసాన్' అంటూ దిక్కులు పిక్కటిల్లేలా, శత్రువుల గుండెలు అదిరి చెదిరేలా నినదిద్దాం.



– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

# సిఎం కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఒడిశా మాజీ సిఎం గమాంగ్



హైదరాబాద్ జనవరి 14 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఒడిశా మాజీ ముఖ్యమంత్రి గిరిధర్ గమాంగ్ మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం ప్రగతిభవన్‌లో సీఎంతో కాసేపు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర, జాతీయ రాజకీయాల గురించి ఇరువురూ చర్చించుకున్నారు. ఈ భేటీలో గిరిధర్ కుమారుడు శిశిర్ గమాంగ్, ఇతర నేతలు పాల్గొన్నారు. బీఆర్ఎస్ పార్టీని ప్రకటించిన తర్వాత దేశంలోని పలు రాష్ట్రాలకు చెందిన ముఖ్య నేతలు సీఎం కేసీఆర్‌ను కలుస్తున్నారు. దేశంలో నెలకొన్న సమస్యలు, ఇతర అంశాలపై చర్చిస్తున్నారు. ఇప్పటికే సీఎం కేసీఆర్.. బీఆర్ఎస్ పార్టీ ఏపీ అధ్యక్షుడిని ప్రకటించిన విషయం తెలిసిందే. మరోవైపు ఈనెల 18వ తేదీన ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ సభ నిర్వహించనున్నారు. ఈ సభకు దేశ నలమూలల నుంచి పలువురు రాజకీయ నేతలు, రైతు సంఘం

# అట్టహాసంగా ఆటోవాల ఆటల పోటీలు



మెదక్, జనవరి 14 (నేటినిజం ప్రతినిధి):మనం ఏ పని చేసి బతుకుతున్నామనే దానికంటే.. ఆ పనిలో ఎంత ఆత్మ గౌరవంగా జీవిస్తున్నమన్నదే ముఖ్యమని సిద్దిపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంత్రి హరీష్ రావు కృషితో నిర్వహిస్తున్న సిద్దిపేట ఆటో క్రెడిట్ కోపరేటివ్ సొసైటీ నిర్వహణ తీరు అభినందనీయన్నారు. ఆటో కార్మికులకు క్రీడా పోటీల నిర్వహణ వల్ల మానసికోల్లాసం పెంపొందుతుందని తెలిపారు. సిద్దిపేట ఆటో క్రెడిట్ కో ఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో సిద్దిపేట మినీ స్టేడియంలో జరుగుతున్న క్రీడా పోటీల్లో భాగంగా నిర్వహిస్తున్న వాలీబాల్ టోర్నీని సొసైటీ గౌరవ అధ్యక్షుడు పాల సాయిరాంతో కలిసి అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆటో కార్మికులతో ఆయన కాసేపు వాలీబాల్ ఆడి ఉత్తేజపరిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అనునిత్యం పనిలో నిమగ్నమై ఉండే కార్మికులకు ఇలాంటి క్రీడలు ఆటవిడుపు కలిగిస్తాయన్నారు. ఆటో కార్మికుల్లో కూడా అన్ని రకాల క్రీడాకారులు ఉండడం గొప్ప విషయమన్నారు. ఆటో కార్మికులు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు మంత్రి హరీష్ రావు చేయూతతో ఏర్పడిన సొసైటీ ఇలాంటి కార్యక్రమాలతో దిగ్విజయంగా కొనసాగాలని ఆకాంక్షించారు. కార్మికులందరూ క్రీడా స్ఫూర్తితో కొనసాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు పాల సాయి రాం, సెక్రెటరీ లక్ష్మారెడ్డి , నాయకులు బుచ్చిరెడ్డి అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి జలాల రాకతో పంట దిగుబడి పెరుగుదల : ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

వరంగల్, జనవరి 14:తెలంగాణ ప్రభుత్వం సాగు, తాగునీటి వసతుల కల్పనతో వ్యవసాయ సాగు విస్తీర్ణం పెరిగిందని నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి తెలిపారు. ముఖ్యంగా గోదావరి జలాలతో పంట దిగుబడి గణనీయంగా పెరిగిందని వెల్లడించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా నర్సంపేటలో 'శాంతి సేన రైతు సంఘం' నిర్వహించిన పశువుల అందాల పోటీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో పాడి పంటలను, పశు సంపదను పెంపొందించడానికి కృషిచేస్తానని అన్నారు. ? గోదావరి నది జలాలను పాకాల, రంగాయ చెరువు మదన్నపేట చెరువులో నింపడం వల్ల నియోజకవర్గంలో పంటదిగుబడి పెరిగిందన్నారు. రైతుసంఘాలతో ఎఫ్‌పీవోలను ఏర్పాటుచేసి విత్తన ఉత్పత్తి యంత్రాలను ఏర్పాటు చేశామన్నారు. పంట కొనుగొలు చేపట్టడం, ధాన్యం నిల్వల కోసం లక్ష టన్నుల గోదానీలను ప్రభుత్వం నిర్మించిందని వెల్లడించారు.

ఈ అందాల పోటీలో అన్ని రకాల పశువులు, పెంపుడు జంతువులు, వాటిని పోషించే రైతులు కూడా పాల్గొన్నారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్, మాజీ ఎంపీపీ తదితరులు పాల్గొన్నారు.



# 22 భారతీయ భాషలలో సైన్స్ అందించడంపై చర్చించేందుకు జాతీయ స్థాయి మేధోమథన సమావేశాన్ని నిర్వహించిన సిఎస్ఐఆర్- ఎన్ఐఎస్‌సిపిఆర్

న్యూఢిల్లీ, జనవరి 14:మొత్తం 22 భారతీయ భాషల్లో సైన్స్ సమాచార మార్పిడిపై కృషిపై 10 జనవరి 2023న న్యూఢిల్లీలోని సిఎస్ఐఆర్ – నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ కమ్యూనికేషన్ అండ్ పాలసీ రీసెర్చ్ (సిఎస్ఐఆర్– ఎన్ఐఎస్‌సిపిఆర్) మేధోమథన సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఈ సమావేశాన్ని హైబ్రిడ్ (మిశ్రిత) పద్ధతిలో నిర్వహించారు.

ఈ మేధోమథన సమావేశం సిఎస్ఐఆర్– ఎన్ఐఎస్‌సిపిఆర్ సీనియర్ శాస్త్రవేత్త శ్రీ హసన్ జావైద్ ఖాన్ స్వాగతోపన్యాసంతో ప్రారంభమైంది.

ఈ కీలకమైన సమావేశానికి హాజరైన నిపుణులందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సిఎస్ఐఆర్– ఎన్ఐఎస్‌సిపిఆర్, ఇతర సంస్థలు సైన్స్ కమ్యూనికేషన్ విషయంలో చేస్తున్న పలురకాల కృషిని ఆయన వివరించారు. ఇప్పటివరకూ స్పృశించని భాషలు, సుదూర ప్రాంతాలు, చర్చించని అంశాలలో సైన్స్ కమ్యూనికేషన్ ప్రాధాన్యతను, సైన్స్ వ్యాప్తికి సంబంధించి ప్రసార మాధ్యమాల ద్వారా సైన్స్ కమ్యూనికేషన్ ప్రాముఖ్యతను ప్రస్తావిస్తూ, ఇందులో మనం ఇంకా ఎన్నో దూరాలకు ప్రయాణించవలసి ఉందని అన్నారు.

సిఎస్ఐఆర్– ఎన్ఐఎస్‌సిపిఆర్ శాస్త్రవేత్త డాక్టర్. మనీష్ మోహన్ గోరె మేధోమథన సమావేశ అజెండాను, రూపురేఖలను పరిచయం చేశారు. సిఎస్ఐఆర్– ఎన్ఐఎస్‌సిపిఆర్ కోసం భారతీయ భాషలలో సైన్స్ సమాచారంపై దృష్టి పెట్టిన ప్రాజెక్టు ప్రధాన ఇన్వెస్టిగేటర్ డాక్టర్ గోరె. ఆయా భాషలలో విజ్ఞాన శాస్త్రాన్ని అందించడంలో విజయాలు, సవాళ్ళు, సంభావ్య పరిష్కారాలు దాని స్థితిగతులను ఆయన చర్చించారు. భారతీయ భాషలలో తులనాత్మకంగా తక్కువ సాహిత్యం ఉన్నవాటిలో ప్రముఖ సైన్స్ సాహిత్యాన్ని అభివృద్ధి చేసేందుకు చట్రాన్ని కూడా ఆయన చర్చించారు.

ఈ మేధోమథన సమావేశానికి, మొత్తం 22 భారతీయ భాషల (అస్సామీ, బెంగాలీ, బోడో, డోగ్రీ, గుజరాతీ, హిందీ, కన్నడ, కాశ్మీరీ, కొంకణి, మైథిలి, మళయాళం, మణిపురి, మరాఠీ, నేపాలీ, ఒడియా, పంజాబీ, సంస్కృతం, సంథాలీ, సింధి, తమిళం, తెలుగు, ఉర్దూ) లో సైన్స్ సమాచారాన్ని అందించగల నిపుణులైన వారిని ఆహ్వానించారు. వారు ఈ భాషలలో సైన్స్ కమ్యూనికేషన్, లోకప్రియమైన సైన్స్ సాహిత్య అభివృద్ధికి ప్రోత్సాహం, ప్రోత్సాహకాలు, ప్రణాళికలు, ప్రశంసలను అందించేందుకు ప్రణాళికలను చర్చించి, సూచించారు. ఈ 22 అధికారిక భాషలు భారత రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో పొందుపరిచినవే.

ఈ సమావేశం, భారతీయ భాషలలో సైన్స్ కమ్యూనికేషన్ విశ్లేషణపై దృష్టిపెట్టిన సిఎస్ఐఆర్– ఎన్ఐఎస్‌సిపిఆర్ ప్రాజెక్టులో భాగం.

సైన్స్ కమ్యూనికేషన్ కోసం ప్రస్తుత చేస్తున్న కృషి స్థితిగతులు ఉ సైన్స్ కమ్యూనికేషన్‌కు దోహదం చేయడంతో పాటు ప్రజాదరణ పొందిన సైన్స్ సాహిత్యం, భారత అధికారిక భాషలలో సైన్సను అందించడంలో సమకాలీన కీలక సవాళ్ళను చర్చించేందుకు భిన్న భాషలకు చెందిన సైన్స్ కమ్యూనికేషన్ నిపుణులను ఒకచోట సమీకరించడం సమావేశం అజెండా. సమావేశ ఫలితంగా పలు విలువైన సూచనలు అందాయి.

ఆహ్వానించిన నిపుణుల మధ్య చర్చ కోసం ఒక బహిరంగ సెషన్‌ను సిఎస్ఐఆర్– ఎన్ఐఎస్‌సిపిఆర్ శాస్త్రవేత్త డాక్టర్ పరమానంద బర్మన్ సంచాలకులుగా వ్యవహరించారు. సమావేశం ముగింపులో సిఎస్ఐఆర్– ఎన్ఐఎస్‌సిపిఆర్ శాస్త్రవేత్త డాక్టర్ మెహర్ వాన్ నిపుణులకు, సంబంధిత వ్యక్తులకు ధన్యవాదాలు తెలిపారు. ప్రాజెక్టు సిబ్బంది కుమారి నియతీ సింగ్, శ్రీ మహబ్బత్ సింగ్ కూడా ఈ మేధోమథన సమావేశంలో పాలుపంచుకున్నారు

# కంటి వెలుగు కార్యక్రమాన్ని లోటుపాట్లు లేకుండా విజయవంతం చేయాలి



ఖమ్మం, జనవరి 14: (నేటినిజం ప్రతినిధి): కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎటువంటి లోటుపాట్లు లేకుండా విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. శుక్రవారం హైద్రాబాదు నుండి టెలీకాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో కంటి వెలుగు కార్యక్రమ నిర్వహణ పై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో మెడికల్ ఆఫీసర్, పట్టణ పరిధిలో సంబంధింత మున్సిపల్ కమిషనర్ కంటి వెలుగు కార్యక్రమ నిర్వహణకు నోడల్ అధికారులుగా ఉంటారన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన బృందాలను సన్నద్ధంగా ఉంచాలని, అదనంగా బఫర్ బృందాలను సిద్ధంగా ఉంచాలని ఆమె అన్నారు. శిబిరం ఏర్పాటు ప్రవేశంలో షామియాన, కుర్చీలు, టేబుల్లు అన్ని రకాల సదుపాయాలను ముందస్తుగా సిద్ధం చేయాలన్నారు. కార్యక్రమ షెడ్యూల్, శిబిరానికి ప్రజల మోబలైజేషన్ పకడ్బందీగా చేపట్టాలన్నారు. ఈ టెలీ కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, జిల్లాలో 589గ్రామపంచాయితీలు, 125 వార్డులు ఉన్నట్లు మొత్తంగా 714 క్యాంపులను ఏర్పాటు చేసినట్లు, 55 కంటి వెలుగు బృందాలు, మూడు బఫర్ బృందాలను సిద్ధం చేసినట్లు తెలిపారు. 59 వేల 9 వందల కళ్లజోళ్లు ఇప్పటికే జిల్లాకు చేరినట్లు, 46. ఏఆర్ మిషన్లు అందినట్లు ఆయన అన్నారు. గురువారం మండల స్థాయి టాస్క్ ఫోర్స్ సమావేశం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ నెల 18న రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కంటి వెలుగు కార్యక్రమాన్ని ఖమ్మం జిల్లాలోప్రారంభించనున్నట్లు ముఖ్యమంత్రి చే ప్రారంభించబడే శిబిరాన్ని మోడల్ శిబిరంగా తీర్చిదిద్ది అన్ని ఏర్పాట్లు చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. శిబిరాల్లో షామియాన, పారిశుధ్యం తదితర అన్ని ఏర్పాట్లను ముందస్తుగానే చేపడుతున్నట్లు ఆయన అన్నారు. కంటి వెలుగు కార్యక్రమానికి ఆహ్వాన పత్రికల పంపిణీ ప్రక్రియ జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. రోజువారి, ఇంటి, వార్డు వారి సూక్ష్మ ప్రణాళిక రూపొందించి కార్యాచరణ చేయనున్నట్లు కార్యక్రమాన్ని జిల్లాలో విజయంతం చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ టెలీ కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి, ఖమ్మం నగరపాలక సంస్థ కమిషనర్ ఆదర్శ్ సురభి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి వి.వి. అప్పారావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. మాలతీ, ఆర్డిఓలు రవీంద్రనాథ్, సూర్యనారాయణ, వైరా, మధిర, సత్తుపల్లి మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# భోగి అంటే కొత్త ఆలోచనలకు నాంది : ఎమ్మెల్సీ కవిత



హైదరాబాద్, జనవరి 14:పాత ఆలోచనలు భోగి మంటల్లో వేసి.. కొత్త ఆలోచనలకు నాంది పలకడం ఈ పండుగ ఉద్దేశమని, మనలోని ప్రతికూలతలను విడిచిపెట్టి నూతన ఉత్సాహంతో ముందుకు వెళ్దామని ఎమ్మెల్సీ కవిత అన్నారు. భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను అందరం ఘనంగా జరుపుకుంటామని? హైదరాబాద్‌లో కూడా సంక్రాంతి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయని తెలిపారు. హైదరాబాద్‌లోని కేబీఆర్ పార్కు వద్ద భారత్ జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించిన భోగి వేడుకల్లో ఎమ్మెల్సీ కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలంగాణ జాగృతి నుంచి భారత్ జాగృతిగా రూపాంతరం చెందాక మొదటి సంక్రాంతి వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. పల్లెవాతావరణాన్ని నగరానికి తీసుకొచ్చిన హైదరాబాద్ జాగృతివారిని అభినందించారు.

# ఈ నెల 31 నుంచి ప్రారంభం.. షెడ్యూల్ విడుదల

**–జనవరి 31 నుంచి ఫిబ్రవరి 13 వరకు తొలి విడత**

**–మార్చి 13 నుంచి ఏప్రిల్ 6 వరకు రెండో విడత**

న్యూఢిల్లీ జనవరి 14 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఈ నెల 31 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం షెడ్యూల్ విడుదల చేసింది. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి ట్విటర్ ద్వారా బడ్జెట్ సమావేశాల షెడ్యూల్‌ను ప్రకటించారు. మొత్తం రెండు విడతల్లో 66 రోజులపాటు ఈ సమావేశాలను నిర్వహించనున్నారు.జనవరి 31 నుంచి ఫిబ్రవరి 13 వరకు తొలి విడత, మార్చి 13 నుంచి ఏప్రిల్ 6 వరకు రెండో విడత సమావేశాలు జరగనున్నాయని కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి తెలిపారు. ఈ సమావేశాల్లో పలు బిల్లులకు చట్ట రూపం ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తుండగా.. ధరల పెరుగుదలపై ప్రభుత్వాన్ని నిలదీయాలని ప్రతిపక్షాలు ప్లాన్ చేస్తున్నాయి.

# రహదారి భద్రతను మెరుగుపరచడానికి విస్తృతమైన రహదారి భద్రతా తనిఖీలు నిర్వహిస్తున్న - ఎన్.హెచ్.ఏ.ఐ.

న్యూఢిల్లీ, జనవరి 14:జాతీయ రహదారులను మరింత సురక్షితంగా చేసేందుకు, వాటిపై వివిధ భద్రతా చర్యలు అంచనా వేసేందుకు, 'రహదారి భద్రతా వారోత్సవాలను పాటిస్తూ, ఎన్.హెచ్.ఏ.ఐ. కృషి చేస్తోంది. రహదారి భద్రతా తనిఖీలు నిర్వహించడానికి ఎన్.హెచ్.ఏ.ఐ. విస్తృతమైన విధానాలు నిర్దేశించింది. తనిఖీలను సులభతరం చేయడానికి, సిఫార్సులు అమలు చేయడానికి, భాగస్వాములు అందరికీ బాధ్యతలు కేటాయించింది.

జాతీయ రహదారులపై ప్రణాళిక, నిర్మాణం, వివిధ కార్యకలాపాల నిర్వహణ దశల్లో ఎన్.హెచ్.ఏ.ఐ. భద్రతా తనిఖీలను నిర్వహిస్తోంది. సురక్షితమైన రహదారుల ఇంజనీరింగు అధ్యయనాలలో నిష్ణాతులైన భద్రతా తనిఖీ అధికారుల ద్వారా ఎన్.హెచ్.ఏ.ఐ. 2021–22 ఆర్థిక సంవత్సరంలో 16,500 కిలోమీటర్ల మేర జాతీయ రహదారుల భద్రతా తనిఖీలు చేయగా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో – 2022 డిసెంబర్, వరకు 19,300 కి.మీ. మేర భద్రతా ఆడిట్ చేయడం జరిగింది.

భద్రతా తనిఖీ అధికారులు చేసిన సిఫార్సుల అమలును నిర్ధారించడానికి, ఎన్.హెచ్.ఏ.ఐ. ఒక వెబ్ ఆధారిత పోర్టల్ (డేటా లేక్) ను అభివృద్ధి చేసింది. డేటా లేక్ లోని భద్రతా సలహాదారుల ద్వారా 260 భద్రతా తనిఖీ నివేదికలు అప్–లోడ్ చేసి, వాటి అమలు కోసం పర్యవేక్షిస్తున్నారు.

వీటితో పాటు, సవివరమైన ప్రాజెక్టు నివేదిక (డి.పి.ఆర్) సమర్పించే దశలోనే, అన్ని ప్రాజెక్టులకు, "థర్డ్–పార్టీ–రోడ్–సేఫ్టీ–ఆడిట్" ను, ఎన్.హెచ్.ఏ.ఐ. తప్పనిసరి చేసింది. అన్ని కొత్త ప్రాజెక్టుల కోసం డి.పి.ఆర్.లను స్వతంత్ర భద్రతా సలహాదారుల బృందం ద్వారా సురక్షితంగా తనిఖీ చేయడం జరుగుతుంది. డిజైన్ తదుపరి దశల్లో భద్రతా ఆడిటర్ల సిఫార్సులను పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుంది. అదేవిధంగా, అవసరమైన అన్ని భద్రతా చర్యలు తీసుకున్నట్లుగా నిర్ధారించడానికి, ఎన్.హెచ్.ఏ.ఐ.కి చెందిన అంకితమైన రహదారి భద్రతా అధికారులు డి.పి.ఆర్. ల భద్రతా సమీక్ష నిర్వహిస్తారు.

జనావాసాల గుండా జాతీయ రహదారులు వెళ్లే చోట, భద్రతా తనిఖీలు, ప్రమాదాల వివరాల సమాచారం ఆధారంగా, కూడళ్ళను మెరుగుపరచడంతో పాటు, రాకపోకల రద్దీని తగ్గించే చర్యలను కూడా ఒక క్రమపద్ధతిలో చేపట్టడం జరుగుతోంది.

2021–22 ఆర్థిక సంవత్సరంలో 6,179 ప్రదేశాలలో, అదే విధంగా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2022–23 లో 2,015 ప్రదేశాల్లో భద్రత కు అవసరమైన చర్యలు చేపట్టడం జరిగింది. రాకపోకల రద్దీని నియంత్రించి, క్రమబద్ధీకరించడానికి వీలుగా, లైటింగ్, రహదారి చిహ్నాలు, భద్రతా అవరోధాలు, పాదచారుల రక్షణ కోసం కంచెలు, రంబుల్ స్ట్రిప్స్, రోడ్ల కూడళ్ళ వద్ద వేగాన్ని తగ్గించడానికి స్పీడ్ బ్రేకర్లు, స్పీడ్ కుషన్‌లు, రోడ్డుకు అడ్డంగా గుర్తులు మొదలైన వాటిని ఏర్పాటు చేయడం ద్వారా కూడళ్ళలో భద్రతను మెరుగుపరచడం జరుగుతోంది. జాతీయ రహదారుల వెంబడి రోడ్డు పక్కన జరిగే ప్రమాదాల తీవ్రతను తగ్గించడానికి ఎన్.హెచ్.ఏ.ఐ. ట్రాఫిక్ ప్రభావాన్ని నియంత్రించే పరికరాలను నెలకొల్పుతోంది.

పూర్తయిన 4/6 వరుసల జాతీయ రహదారులపై గ్రామీణ ప్రాంతాల్లో ప్యాసింజర్ క్రాస్ మూమెంట్ సౌకర్యాల నిర్మాణం కూడా ప్రారంభమైంది. అలాగే, ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు, పాదచారుల అండర్–పాస్, పాదచారుల సబ్–వే, వెహికల్ అండర్‌పాస్ వంటి సురక్షితమైన ప్రయాణీకుల క్రాసింగ్ సౌకర్యాలు దేశవ్యాప్తంగా వివిధ ప్రదేశాలలో అందుబాటులోకి తీసుకు రావడం జరుగుతోంది.

# సీఎం జగన్ నివాసంలో సంక్రాంతి సంబరాలు



అమరావతి: జనవరి 14:ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తాడేపల్లిలోని నివాసంలో సంక్రాంతి సంబరాలు ప్రారంభమయ్యాయి. సీఎం దంపతులు ముందుగా జ్యోతిని వెలిగించి సంక్రాంతి సంబరాలను ప్రారంభించారు. అనంతరం గోశాలలో సీఎం జగన్ దంపతులు గోపూజ చేశారు. ఆపై భోగి మంటను వెలిగించిన సీఎం జగన్, హరిదాసు కీర్తనలు ఆలకించి ఆశీర్వాదం తీసుకున్నారు. రైతులు, పల్లె ప్రజలతో కలిసి ఏటా సంక్రాంతి వేడుకలు నిర్వహించుకోవడం సీఎం జగన్ కు ఆనవాయితీగా వస్తోంది. ఈసారి కూడా సాంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా వేడుకలు నిర్వహిస్తున్నారు.

# ఎ ఐ, సైబర్ సెక్యూరిటీ, క్వాంటమ్, సెమికండక్టర్, క్లీన్ ఎనర్జీ, అడ్వాన్స్ డ్ వైర్ లెస్, బయోటెక్నాలజీ, జియోసైన్సెస్, ఆస్ట్రోఫిజిక్స్ ,డిఫెన్స్ వంటి రంగాలలో మరింత సహకారం

న్యూఢిల్లీ, జనవరి 14:ప్రీమియర్ సంస్థ అయిన నేషనల్ సైన్స్ ఫౌండేషన్ (ఎన్ఎస్ఎఫ్) కు చెందిన ఉన్నత స్థాయి అమెరికా ప్రతినిధి బృందం ఈ రోజు కేంద్ర శాస్త్ర- సాంకేతిక శాఖ సహాయ మంత్రి (స్వతంత్ర హోదా), ఎర్త్ సైన్సెస్ సహాయ మంత్రి (స్వతంత్ర హోదా) , పీఎంఓ, పర్సనల్, పబ్లిక్ గ్రీవియెన్స్, పెన్షన్స్, అటామిక్ ఎనర్జీ, స్పేస్ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ తో సమావేశమై ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), సైబర్ సెక్యూరిటీ, క్వాంటమ్, సెమికండక్టర్, క్లీన్ ఎనర్జీ, అడ్వాన్స్డ్ వైర్లెస్, బయోటెక్నాలజీ, జియోసైన్సెస్, ఆస్ట్రోఫిజిక్స్, డిఫెన్స్ వంటి రంగాల్లో భారత్ తో విస్తృత సహకారాన్ని గురించి చర్చించారు.

అమెరికా ప్రతినిధి వర్గం నాయకుడు, అమెరికా జాతీయ సైన్స్ ఫౌండేషన్ డైరెక్టర్ డాక్టర్ సేతురామన్ పంచనాథన్ మాట్లాడుతూ, భారత్ తో సహకారాన్ని తదుపరి స్థాయికి తీసుకువెళతామని మంత్రి డాక్టర్ జితేందర్ సింగ్ కు హామీ ఇచ్చారు. గత ఆరు నెలల్లో తాము భారత కేంద్ర శాస్త్ర , సాంకేతిక శాఖ మంత్రి తో సమావేశం జరపడం ఇది మూడవ సారి అని ఇది ఈ విధానం గణనీయతను సూచిస్తోందని ఆయన అన్నారు.

గత ఎనిమిదిన్నరేళ్లలో ప్రధాని నరేంద్ర మోదీ సైన్స్, టెక్నాలజీ, ఇన్నోవేషన్ రంగాల్లో వ్యక్తిగత ఆసక్తి కనబరిచారని, సామాన్యులకు జీవన సౌలభ్యాన్ని తీసుకురావడానికి సైన్స్ ఆధారిత పరిష్కారాల ద్వారా సామాజిక రంగ పథకాలను అమలు చేయడానికి చురుకుగా ప్రయత్నించారని డాక్టర్ జితేంద్ర సింగ్ అమెరికా ప్రతినిధి బృందానికి తెలిపారు. మోదీ నుండి లభించిన ప్రోత్సాహం శాస్త్రీయ ప్రయత్నాల అన్ని రంగాలలో ముఖ్యంగా అంతరిక్షం, బయోటెక్, జియోస్పేషియల్, సస్టైనబుల్ స్టార్టప్స్ రంగాలలో.కొత్త అవకాశాలు, మార్గాలను తెరిచిందని తెలిపారు. 2014 నుంచి ప్రతి స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ప్రధాని మోదీ పరిశుభ్రత, హైడ్రోజన్ మిషన్, డిజిటల్ హెల్త్ కేర్ సిస్టమ్, డీప్ ఓషన్ మిషన్, క్లీన్ ఎనర్జీ, స్టార్టప్స్ వంటి కీలక శాస్త్రీయ సవాళ్లను, ప్రాజెక్టులను ప్రముఖంగా ప్రస్తావించారని ఆయన గుర్తు చేశారు.

డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ, ప్రపంచ సవాళ్లను ఎదుర్కోవడంలో ప్రపంచ నాయకత్వం కోసం మన్నికైన, బలమైన బంధాన్ని ఏర్పాటు చేసుకోవడానికి భారతదేశం,అమెరికా రెండింటికీ ఇది ఉత్తమ సమయం అని అన్నారు. సంబంధాల్లో చాలా సౌలభ్యం ఉందని, కోరుకున్న లక్ష్యాలను సాధించడానికి సుముఖత,ఆశావాదానికి స్పష్టమైన సంకేతం ఉందని ఆయన అన్నారు.

క్లిష్టమైన రంగాలలో సాంకేతిక బదిలీ విషయానికి వస్తే, సహకరించడం తప్ప వేరే మార్గం లేనందున, అమెరికా తన సహజ మిత్రదేశానికి (ప్రపంచంలోని పురాతన ,అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాలు) సహాయం చేసేందుకు ముందుకు రాగలదని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

ప్రతినిధి వర్గం స్థాయి చర్చల సందర్భంగా డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ, ఆరోగ్య సంరక్షణ, టెక్నాలజీ, అంతరిక్షం, భూమి , సముద్ర విజ్ఞానం ,అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు వంటి రంగాలను సహకార విస్తరణ కోసం ఇరు పక్షాలు ఇప్పటికే గుర్తించాయని చెప్పారు.

శాస్త్రీయ పరిశోధనలు,సాంకేతిక ఆవిష్కరణల విషయానికి వస్తే భారత్- అమెరికా మధ్య దీర్ఘకాలిక సంబంధం ఉందని, ఉమ్మడి ఆసక్తిని కలిగి ఉందని, ఈ అనుసంధానాలను విస్తృత ప్రపంచ ప్రయోజనం కోసం బలోపేతం చేయడానికి, ఉపయోగించడానికి సమయం ఆసన్నమైందని మంత్రి చెప్పారు.

డాక్టర్ సేతురామన్ పంచనాథన్ ఇంతకు ముందు గుర్తించిన , నేటి సమావేశంలో చర్చకు వచ్చిన విషయాలను లాజికల్ ముగింపునకు తీసుకువెళతామని డాక్టర్ జితేంద్ర సింగ్ కు హామీ ఇచ్చారు.

క్రిటికల్ మినరల్స్, స్మార్ట్ అగ్రికల్చర్, బయో ఎకానమీ, 6జీ టెక్నాలజీస్ వంటి రంగాల్లో సహకారానికి కొత్త మార్గాలను తెరుస్తామని ఆయన హామీ ఇచ్చారు. గుర్తించిన ప్రాజెక్టులపై 2023 మార్చి నుంచి మరిన్ని ఉమ్మడి కాల్స్ తీసుకోనున్నట్లు మంత్రికి ఆయన తెలియజేశారు.

డాక్టర్ జితేంద్ర సింగ్ ఎన్ఎస్ఎఫ్ ప్రతినిధి బృందంతో మాట్లాడుతూ,ప్రపంచ గమనం లో ముఖ్యంగా సాంకేతిక ఆవిష్కరణల రంగంలో భారతీయ సైన్స్ రంగ ప్రవాస కమ్యూనిటీ ప్రపంచంలోనే అతిపెద్ద శక్తివంతమైన కమ్యూనిటీలలో ఒకటి అని అన్నారు. పరస్పర ప్రయోజనం ఉన్న రంగాల్లో డీప్-టెక్ స్టార్టప్ లను సంయుక్తంగా గుర్తించడానికి, పోషించడానికి, ప్రోత్సహించడానికి రెండు దేశాలు మార్గాలను అన్వేషించాలని ఆయన అన్నారు.

ప్రతిపాదిత ఇంటిగ్రేటెడ్ డేటా సిస్టమ్ కోసం కూడా డాక్టర్ జితేంద్ర సింగ్ ఎన్ఎస్ఎఫ్ మద్దతును కోరారు. ప్రస్తుతం వివిధ సంస్థలు డేటా సమీకరణను వివిధ మార్గాలలో నిర్వహిస్తున్నాయని, అయితే ఇంటిగ్రేటెడ్ డేటా వ్యవస్థ డేటా అనలిటిక్స్ , సంబంధిత ప్రయోజనాలలో ఎంతో ముందుకు వెళ్తుందని ఆయన అన్నారు. ఎన్ ఎస్ ఎఫ్ - నేషనల్ సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ స్టాటిస్టిక్స్ తో నాలెడ్జ్ భాగస్వామ్యం ఈ రంగంలో దీర్ఘకాలిక సామర్థ్య అభివృద్ధి పరంగా గొప్ప విలువను జోడిస్తుందని మంత్రి అన్నారు.

అంతరిక్ష రంగంలో, ప్రధానంగా అంతరిక్ష శిధిలాల నిర్వహణ వంటి అభివృద్ధి చెందుతున్న రంగాలలో సహకారాన్ని పెంచాలని డాక్టర్ జితేంద్ర సింగ్ పిలుపునిచ్చారు. నాసా-ఇస్రో సింథటిక్ అపర్చర్ రాడార్ ఉపగ్రహాన్ని 2023 లో ప్రయోగించాలని భావిస్తున్నట్లు ఆయన తెలిపారు. గుర్తు చేశారు. అమెరికా, భారతీయ సంస్థలు, విద్యార్థుల మధ్య సంబంధాలను నెలకొల్పడానికి సైన్స్ అండ్ టెక్నాలజీ ఎడ్యుకేషన్ పార్టనర్ షిప్ మరో కోణమని మంత్రి అన్నారు. అనేక స్టెమ్-ఫోకస్డ్ విశ్వవిద్యాలయాల భాగస్వామ్యంతో గత సంవత్సరం ఎడ్యుకేషన్ రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది.

కేంద్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సైంటిఫిక్ అడ్వైజర్ (పీఎస్ఏ) ప్రొఫెసర్ అజయ్ కుమార్ సూద్, సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ కార్యదర్శి డాక్టర్ ఎస్ చంద్రశేఖర్, జాతీయ భద్రతా మండలి సెక్రటేరియట్ సంయుక్త కార్యదర్శి శ్రీ సత్యజిత్ మొహంతి , ఆరు ఎస్ అండ్ టి విభాగాలకు చెందిన ఇతర సీనియర్ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# అన్నమాచార్య కళా మందిరంలో వైభవంగా శ్రీ గోదాకల్యాణం

తిరుపతి, జనవరి 14: పవిత్ర ధనుర్మాసం ముగింపు సందర్భంగా తిరుపతిలోని అన్నమాచార్య కళామందిరంలో శనివారం శ్రీ గోదా కల్యాణం వైభవంగా జరిగింది. ధనుర్మాసంలో టీటీడీ ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా గల 250 కేంద్రాల్లో నెల రోజుల పాటు ప్రముఖ పండితుల తో తిరుప్పావై ప్రవచనాలు నిర్వహించారు.

ముందుగా శ్రీ గోదాదేవి(ఆండాళ్), శ్రీరంగనాథస్వామివారి ఉత్సవర్లను వేదికపై ఉంచి శాస్త్రోక్తంగా కల్యాణ ఘట్టం నిర్వహించారు.

వేద పారాయణదారుల వేద పఠనం, అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు గాత్ర సంగీతం, నృత్యాల నడుమ స్వామి, అమ్మవార్ల కల్యాణం వైభవంగా జరిగింది.

అన్నమాచార్య కళామందిరంలో ముగిసిన తిరుప్పావై ప్రవచనాలు

టీటీడీ ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు ఆధ్వర్యంలో తిరుపతిలోని అన్నమాచార్య కళామందిరంలో డిసెంబరు 17 నుంచి దాదాపు నెల రోజుల పాటు జరిగిన తిరుప్పావై ప్రవచనాలు శనివారం ముగిశాయి. తిరుపతికి చెందిన ప్రముఖ పండితులు చక్రవర్తి రంగనాథన్ తిరుప్పావై ప్రవచనాలు వినిపించారు.

# ప్రపంచవ్యాప్తంగా వాతావరణ మార్పులను తగ్గించడంలో భారతదేశం ముందు వరుసలో ఉంది.

న్యూఢిల్లీ, జనవరి 14:"ప్రపంచవ్యాప్తంగా వాతావరణ మార్పులను తగ్గించడంలో భారతదేశం ముందు వరుసలో ఉంది. తన శక్తి పరివర్తన ఎజెండాలో వేగంగా అభివృద్ధి చెందుతోంది. పెరుగుతున్న ఇంధన డిమాండ్ను ఏకకాలంలో పరిష్కరిస్తూ పర్యావరణాన్ని పరిరక్షిస్తామనే తన ప్రతిజ్ఞను నిలబెట్టుకోవడానికి భారతదేశం ఎంతమేరకు కృషి చేస్తుందో నేటి కార్యక్రమం సూచిస్తుంది" అని శ్రీ హర్దీప్ ఎస్. పూరి అన్నారు.

ఆటో ఎక్స్పో-2023లో పెట్రోలియం మరియు సహజవాయువు శాఖ మంత్రి మాట్లాడుతూ..ఆటోమొబైల్ పరిశ్రమ కోసం ఈ కార్యక్రమం మన సాంకేతికత, సామర్థ్యం మరియు రేపటి కోసం మొబిలిటీ యొక్క విజన్-సురక్షితమైన, క్లీనర్, కనెక్ట్ చేయబడిన మరియు భాగస్వామ్యం చేయడాన్ని తెలియజేస్తుందని అన్నారు. సందర్శకులకు ఈ మొబిలిటీ ఎకో-సిస్టమ్ అనుభవంగా ఉంటుందని మరియు మన అన్ని అవసరాలకు మెరుగైన పరిష్కారాలను అందిస్తుందన్నారు. "ఇది దేశీయ మరియు అంతర్జాతీయ పెట్టుబడిదారులు మరియు ఇతర వాటాదారులకు కూడా ఒక వేదికను అందిస్తుంది" అని మంత్రి చెప్పారు.

ఆటోమోటివ్ కాంపోనెంట్స్ మాన్యుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఏసిఎంఏ), కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సిఐఐ) మరియు సొసైటీ ఆఫ్ ఇండియన్ ఆటోమొబైల్ మ్యానుఫ్యాక్చరర్స్ (ఎస్ఐఏఎం) "ఎక్స్ప్లోర్ ది వరల్డ్ ఆఫ్ మొబిలిటీ'' అనే థీమ్తో ఆటో ఎక్స్పో-2023ని నిర్వహిస్తున్నాయి.

ఈవెంట్కు 100+ కంటే ఎక్కువ కంపెనీలు మరియు 30000+ హాజరు ఉంటుందని భావిస్తున్నారు. ''ఇది అనుకూలమైన మరియు పెట్టుబడి-స్నేహపూర్వక వాతావరణం మరియు నైపుణ్యం కలిగిన శ్రామికశక్తి మద్దతుతో ప్రపంచ ఆర్థిక వృద్ధికి మరియు ప్రపంచ వినియోగానికి డ్రైవర్గా భారతదేశాన్ని ప్రదర్శించడానికి ఒక ప్రత్యేకమైన అవకాశాన్ని అందిస్తుంది" అని శ్రీ హర్దీప్ ఎస్. పూరి ఉద్ఘాటించారు.

ఇథనాల్ మిశ్రమంలో భారతదేశం సాధించిన పురోగతి గురించి మంత్రి మాట్లాడుతూ 2013-14లో పెట్రోల్లో ఇథనాల్ మిశ్రమం 1.53% నుండి 2022 నాటికి 10.17%కి పెంచామని, ఇది నవంబర్ 2022 గడువు కంటే చాలా ముందుగానే ఉందని మరియు దాని లక్ష్యాన్ని ముందుకు తీసుకువెళ్లిందని మంత్రి చెప్పారు. పెట్రోల్లో 20% ఇథనాల్ కలపాలన్న లక్ష్యాన్ని 2030 నుండి 2025-26కు ముందుకు జరిపామని చెప్పారు. ఇది దేశ ఇంధన భద్రతను పెంపొందించడమే కాకుండా, ఫారెక్స్ నిల్వలను రూ. 41,500 కోట్లను ఆదా చేస్తుందన్నారు. జీహెచ్జీ ఉద్గారాలను 27 లక్షల ఎంటీకు తగ్గించింది మరియు రైతులకు రూ.40,600 కోట్లకు పైగా వేగవంతమైన చెల్లింపులతో రైతులకు ప్రయోజనం చేకూర్చిందని తెలిపారు.

సెక్యూరిటీ డిపాజిట్ మొత్తాన్ని 5% నుండి 1%కి తగ్గించడం గురించి కూడా మంత్రి ప్రస్తావించారు. దీని ద్వారా ఇథనాల్ సరఫరాదారులకు దాదాపు రూ.400 కోట్లు ఆదా అయ్యాయన్నారు. అలాగే ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కోసం బయో-ఇంధనంపై జీఎస్టీని 18% నుండి 5%కి తగ్గించామన్నారు.

హర్యానాలోని పానిపట్ (పరాలీ), పంజాబ్లోని భటిండా, ఒడిశాలోని బార్గఢ్ (పరాలీ), అస్సాంలోని నుమాలిగఢ్ (బ్యాంబు), కర్ణాటకలోని దేవంగెరెలో ఐదు 2జీ ఇథనాల్ బయో రిఫైనరీలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని మంత్రి తెలిపారు.

"భారతదేశం జీ20 అధ్యక్షుడిగా ఉన్న సమయంలో యూఎస్ఏ మరియు బ్రెజిల్లతో పాటు మనం జీవ ఇంధనాలపై గ్లోబల్ అలయన్స్ను కూడా ప్రారంభిస్తున్నాము" అని ఆయన చెప్పారు.

బెంగుళూరులోని బెంగుళూరు ఇంటర్నేషనల్ ఎగ్జిబిషన్ సెంటర్ (బిఐఈసీ)లో 2023 ఫిబ్రవరి 6 నుండి 8 వరకు జరిగే ఇండియా ఎనర్జీ వీక్ (ఐఈడబ్ల్యూ)కి హాజరు కావాలని మంత్రి తన ముగింపు వ్యాఖ్యలలో ఇంధన రంగంలోని వాటాదారులందరినీ ఆహ్వానించారు.ఐఈడబ్ల్యూ మొదటి ఎడిషన్ "గ్రోత్, కొలాబరేషన్ మరియు ట్రాన్సిషన్'' అనే అంశంతో రూపొందించబడింది మరియు 30 కంటే ఎక్కువ ఇంధన మంత్రులు, 50 కంటే ఎక్కువ ప్రపంచ కంపెనీల సీఈఓలు, 650 ఎగ్జిబిటర్లు మరియు 30000 కంటే ఎక్కువమంది హాజరు కావచ్చని భావిస్తున్నారు.

# భోగి మంటల్లో జీవో నెంబర్ 1 దహనం- చెత్త జీవోలు తెస్తున్న ప్రభుత్వంపై పోరు ఆగదు : టీడీపీ అధినేత చంద్రబాబు



తిరుపతి, జనవరి 14: సైకో సీఎం పోవాలి సైకిల్ రావాలి, చెత్త జీవోలు తెస్తున్న ప్రభుత్వం పై పోరు ఆగదని టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. శనివారం నారావారిపల్లెలో భోగి పండుగ సందర్భంగా భోగి మంటలు వేస్తూ జీవో నెంబర్ ఒకటిని మంటల్లో వేశారు. అనంతరం ఆయన ఏర్పాటు చేసిన సమావేశంలో చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ ఎన్టీఆర్ స్థాపించిన టిడిపి ఎప్పటికీ ప్రజల గుండెల్లో ఉంటుందన్నారు. ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలు ఘనంగా జరుపుకుంటామన్నారు. తెలుగు జాతికి ఎన్టీఆర్ వరం అని తెలియజేశారు. ప్రపంచ వ్యాప్తంగా తెలుగువారు టెక్నాలజీలో ఎంతో ప్రగతి సాధించారని గుర్తు చేశారు. నేటి యువత పిల్లలను కన్నడం పై దృష్టి సారించాలని. డిజిటల్ ప్రపంచంలో సెల్ లేకుండా ఒక నిమిషం ఉండలేని పరిస్థితి ఉందన్నారు. నేను మొదట 20 20 విజన్ అంటే అందరూ నవ్వేరని గుర్తు చేశారు. 2047 విజన్ దేశ సత్వంత దినోత్సవ ము ప్రపంచదేశం లోఅగ్రభాగాన ఉంటుందని ఈరోజు కోసం బతుకుతారని మరికొందరు రేపటి కోసం బతుకుతార న్నారు. దేశం అగ్రస్థానంలో ఉంటే తెలుగువారు అందరూ అగ్రభాగాన ఉంటారన్నారు.

నాలెడ్జి ఎకానమీ ని ఎంతగానో ప్రోత్సహించాలన్నారు. అలాగే ప్రజా వేదిక కూల్చివేతతో ప్రారంభించిన విధ్వంసం మూడున్నర ఏండ్లుగా కొనసాగుతున్నదన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని పనుల భారం ప్రజలపై ప్రభుత్వం వేసిందన్నారు. రాష్ట్రంలో వ్యవస్థలని నాశనం చేశారన్నారు. సంక్షేమాన్ని సీఎం జగన్మోహన్ రెడ్డి నిర్వీర్యం చేశారన్నారు. నేడు ఏ కానుకలు పేదలకు అందడం లేదని, పండగ రోజు , ఆర్టీసీ బాదుడే, బాదుడురూ. 300 కోట్ల రూపాయలు ప్రజలపై భారం మోపడం జరిగిందన్నారు. ఎప్పుడూ తెలుగుదేశం పార్టీ ప్రజాహితం కోసం పాటుపడుతుందన్నారు. గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోఉన్నప్పుడు జన్మభూమి కార్యక్రమంతో ఎన్.ఆర్.ఐ.లను సొంత గ్రామాలకు రప్పించిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కిందన్నారు. 23 ఏళ్ల కిందట భువనేశ్వరి సూచనతో నారావారి పల్లెలో పండగ జరుపుకుంటున్నామని గుర్తు చేశారు. నేడు సైకో పాలనలో ప్రజలు పల్లెలకు రావాలంటే భయపడుతున్నారన్నారు. సైకో ప్రభుత్వం పోవాలనే ఇదేం కర్మ రాష్ట్రానికి ప్రజలు బాధపడుతున్నారు. సైకో ప్రభుత్వం అన్ని వ్యవస్థలను నాశనం చేసిందన్నారు. 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ఏ తప్పు చేయలేదని. టెర్రరిస్టులు, గుండాలపై పోరాడి నాపై సైకో ప్రభుత్వం కేసులు పెడుతుందని విమర్శించారు. ప్రజలను కలవనీయకుండా ప్రభుత్వం అనేక రకాల జీవోలను తెచ్చి ఇబ్బందులకు గురి చేయడం కాకుండా తప్పుడు కేసులు పెడుతున్నదని పేర్కొన్నారు. తన బాధ్యతగా ప్రజల కోసం పోరాడుతూ ఉంటే కందుకూరులో పోలీస్ వ్యవస్థ నిర్వీర్యం అయిపోయిందని గుర్తు చేశారు. తాను కుప్పంకు వెళితే జీవో నెంబర్ ఒకటి తీసుకువచ్చి అడ్డుకోవడం జరిగిందన్నారు. సైతాన్ సీఎం మరోసారి ముఖ్యమంత్రి అవ్వాలని చూస్తున్నారని అది జరగదని. దానికి తోడు అవినీతి పెరిగిపోయిందన్నారు. బీసీలకు పూర్వ వైభవం టిడిపి తీసుకువస్తుందని తెలియజేశారు. ఎస్సీల పరిస్థితి దారుణంగా ఉందని 27 పథకాలు ఎస్సీలకు రద్దు చేసిన ఘనత వైఎస్ఆర్సిపి ప్రభుత్వానికి దక్కిందన్నారు. భవిష్యత్తులో రెండు కులాలు ఉంటాయని అవి ధనికులు. పేద కులాలే అన్నారు. ఏపీ బ్రాండ్ ను సైకో సీఎం చెడగొడుతున్నారు అన్నారు. ఇసుక దొరకనీకుండా వైసీపీ నేతలే అమ్ముకుంటున్నారన్నారు. దొంగ బ్రాండ్ తో సీఎం జగన్మోహన్ రెడ్డి మద్యం పేరిట దోచుకుంటున్నారన్నారు. ప్రశ్నిస్తే పోలీసులతో కొట్టిస్తున్నారన్నారు.

మంత్రి పెద్దిరెడ్డి కి చంద్రబాబు వార్నింగ్

ఇప్పటివరకు తన మంచితనాన్ని చూశారు రేపు నా కఠినత్వం చూస్తారని తెలియజేశారు. కేసులు పెట్టి టిడిపి నేతలను మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వేధిస్తున్నారని, పండగ పూట కూడా వారిని జైల్లో పెట్టారన్నారు. పెద్దిరెడ్డి అరాచకాలను పెద్దిరెడ్డి హత్య రాజకీయాలను చూసి చూడనట్లు వదిలేస్తే రెచ్చిపోతున్నాడు అన్నారు. మంత్రి పెద్దిరెడ్డిని సైకో సీఎం కూడా కాపాడలేరని తెలియజేశారు. కులాల మధ్య సీఎం చిచ్చు పెడుతున్నారన్నారు. టీటీడీలో భక్తుల మనోభావాలు దెబ్బతీస్తున్నారు. వెంకటేశ్వర స్వామి సన్నిధిలో అక్రమాలకు పాల్పడితే ఈ జన్మలోనే వారికి శిక్ష అనుభవిస్తారన్నారు. గతంలో తాను అన్నదానం, ప్రాణదానం, ట్రస్టులను ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. నాకోసం కాదు మీ పిల్లల భవిష్యత్తు కోసం ఆలోచించండి. ఈ ప్రభుత్వంపై ఈ పండగల్లో ప్రజల్లో సుదీర్ఘంగా చర్చించాలని, ఈ ప్రభుత్వానికి చరమగీతం పాడేందుకు అందరూ సైనికులు లాగా పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మొన్న పవన్ కళ్యాణ్ శ్రీకాకుళంలో మాట్లాడితే సీఎం సైకో బ్యాచ్ రేస్ కుక్కల్లాగా మొరుగుతున్నాయి అన్నారు. బూతుల పంచాంగం మీకే కాదు మాకు తెలుసు.. మాకు సభ్యత్వం సంస్కారం ఉందన్నారు. ఏడాది తర్వాత సైకో బ్యాచ్ ప్రపంచంలో ఎక్కడ ఉన్నా పట్టుకోసామన్నారు. ప్రజలు కేసులకు భయపడితే భవిష్యత్తు ఉండదన్నారు. వ్యవసాయ పంప్ సెట్లకు విద్యుత్ మీటర్లు పెట్టేందుకు వస్తే ఎదిరించండి అన్నారు. సీఎం జగన్ రాష్ట్ర మీ జాగీరు కాదని. పోలీసులు మీకు రక్షణ ఉంటే ఐదు కోట్ల మంది అండగా నాకు ఉండారన్నారు. రాష్ట్రానికి పూర్వ వైభవం కోసం సైకో సీఎం పోవాలని ఐదు కోట్ల మంది ప్రజలు సంకల్పం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి నూతన కాలువ అమర్నాథరెడ్డి, పార్లమెంట్ అధ్యక్షుడు నరసింహ యాదవ్, జిల్లా అధ్యక్షుడు పులి పత్తినానిచ రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి నాయుడు, నియోజక వర్గ ఇన్ చార్జిలు పాల్గొన్నారు.

# కెసిఆర్ బహిరంగ సభను విజయవంతం చెయ్యాలి ...గుడి వంశీదర్ రెడ్డి, లింగాలగణపురం జెడ్పీటీసీ...



మహబూబాబాద్, జనవరి 14 (నేటినిజం ప్రతినిధి): 18వ తేదీన ఖమ్మం లో జరిగే సీఎం కెసిఆర్ భారీ బహిరంగ సభను విజయవంతం చెయ్యాలని పెద్దవంగర బిఆర్ఎస్ పార్టీ మండల ఇంచార్జి, లింగాలగణపురం జెడ్పీటీసీ గుడి వంశీదర్ రెడ్డి మరియు పెద్దవంగర బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య కోరారు.

పెద్దవంగర మండలంలోని మోత్య తండా, రెడ్డికుంట తండా, బావోజీ తండా, బిసి తండా మరియు ఎల్బీ తండ బిఆర్ఎస్ గ్రామ పార్టీ ఆధ్వర్యంలో సమావేశాలు ఏర్పాటు చేయడం జరిగింది. రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆధ్వర్యంలో పెద్దవంగర మండలం నుండి బిఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు, ప్రజలను తరలించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు ప్రతి గడప గడపకు అందిస్తున్న ఘనత సీఎం కెసిఆర్ దేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి దేవస్థానం చైర్మన్ వెనుకదాసుల రాంచంద్రయ్య శర్మ, నాయకులు శ్రీరాం సుదీర్ ,జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు జాటోత్ నెహ్రూ నాయక్, మండల రైతు కోఆర్డినేటర్ పాకనాటి సోమరెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీరాం సంజయ్,గ్రామ పార్టీ ఇంచార్జిలు కనుకుంట్ల వెంకన్న, మల్లికార్జున చారి, పాకనాటి ఉపేందర్ రెడ్డి, మోత్య తండా సర్పంచ్ ధరవత్ బీమా, బొమ్మకల్ ఎంపిటిసి బానోత్ రవీందర్ నాయక్,నాయకులు భూక్య దస్రు, అంగోత్ సీత్య నాయక్, బానోత్ గోపాల్ , అంగోత్ రవి, జాటోత్ శ్రీనివాస్, బానోత్ శ్రీనివాస్, దరావత్ దేవేందర్, జాటోత్ పూల్ సింగ్, ఉపసర్పంచ్లు గుగులోత్ రవి,జాటోత్ కాంద్య, జాటోత్ కొబ్ల, జాటోత్ భాస్కర్, భూక్య పాండు, బానోత్ హత్య, ధరావత్ బాలు,జాటోత్ శంకర్, బానోత్ సోమన్న, జాటోత్ సీతారాం, ధరావత్ ఎల్మా తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్య - జనక్ పూర్ 'భారత్ గౌరవ ఏసీ టూరిస్ట్ రైలు' ప్రారంభించనున్న భారతీయ రైల్వేలు

న్యూఢిల్లీ, జనవరి 14: రైల్వేల ప్రభుత్వ రంగ సంస్థ ఐ ఆర్ సీ టీ సీ నిర్వహణఅత్యాధునిక భారత్ గౌరవ డీలక్స్ ఏసీ టూరిస్ట్ రైల్ లో ఫస్ట్ ఏసీ, సెకండ్ ఏసీ క్లాసులు ; 2023 ఫిబ్రవరి 17 న ఈ వారం రోజుల రైలు ప్రారంభం

యాత్రికులు అయోధ్య, జనక పూర్ ధామ ( నేపాల్) తో బాటుగా నందిగ్రామ్, సీతామడి, వారణాసి, ప్రయాగ్ సందర్శించటం యాత్రలో ప్రధాన ఆకర్షణలుగా ఉంటాయి .

ఈ టూరిస్ట్ రైల్లో 4 ఫాస్ట్ ఏసీ కోచ్ లు, 2 సెకండ్ ఏసీ కోచ్ లు ఒక పాంట్రీ కార్, రెండు రైలు రెస్టారెంట్లు ఉంటాయి. ఇందులో 156 మంది ప్రయాణించే వీలుంటుంది.

ఆన్ లైన్ చెల్లింపు గేట్ వే ల ద్వారా ఈ ఎం ఐ సౌకర్యం అందుబాటు

ప్రధాని దూరదృష్టిని సాకారం చేయటానికి , సుసంపన్నమైన భారతదేశ సాంస్కృతిక సంపదను, అద్భుతమైన చారిత్రక ప్రదేశాలను భారతీయులకు భారతీయ రైల్వేలు "శ్రీ రామ-జానకి యాత్ర : అయోధ్య నుంచి జనకపురి" పేరుతో ఈ భారత్ గౌరవ డీలక్స్ ఏసీ టూరిస్ట్ రైలును ప్రత్యేకంగా ప్రారంభించింది. ఇరుగు పొరుగు దేశాలలో ఉన్న రెండు అత్యంత ప్రధానమైన పర్యాటక ప్రదేశాలు అయోధ్య, జనకపురి చూసే అవకాశం కలుగుతుంది. ఈ రైలు ఢిల్లీలో 2023 ఫిబ్రవరి 17 న ప్రారంభమవుతుంది. భారత్- నేపాల్ మధ్య ద్వైపాక్షిక సంబంధాలను కూడా ఇది బలపరుస్తుంది.

ఈ టూరిస్ట్ రైలు యాత్రలో నందిగ్రామ్, సీతామడి, కాశీ, ప్రయాగ రాజ్, ప్రత్యేక ఆకర్షణలుగా ఉంటాయి. రెండు రాత్రులు హోటళ్ళలో బస ఉంటుంది. ఒక రాత్రి జనకపూరి లో, మరో రాత్రి వారణాశిలో. అయోధ్య, సీతామడి, ప్రయాగ రాజ్ పగటి వేళ సందర్శన ఉంటుంది.

ఈ అత్యాధునిక డీలక్స్ ఏసీ టూరిస్ట్ రైల్లో అనేక సదుపాయాలున్నాయి. రెండు రెస్టారెంట్లు, ఒక ఆధునిక వంటశాల, కోచ్ ల లోనే స్నానపు గదులు, సెన్సర్లతో పనిచేసే వాష్ రూమ్ లు, కాళ్ళ మసాజ్ పరికరాలతోబాటు రైలు మొత్తం పూర్తిగా ఎయిర్ కండిషన్ చేసి ఉంటుంది. సీసీటీవీ కెమెరాల వంటి ఆధునిక భద్రతా ఏర్పాట్లు కూడా ఉన్నాయి. ప్రతి కోచ్ లోనూ ఒక సెక్యూరిటీ గార్డ్ ఉంటారు.

ఏడు రోజుల భారత్ గౌరవ టూరిస్ట్ రైలు మొదటగా రాముడి జన్మస్థలమైన అయోధ్యలో ఆగుతుంది. అక్కడ శ్రీరామ జన్మభూమి ఆలయాన్ని, హనుమంతుడి ఆలయాన్ని చూడవచ్చు. నందిగ్రామ్ లో భరతుడి మందిరం చూస్తారు. అయోధ్యలో బీహార్ లోని సీతామడి స్టేషన్ చేరుకుంటుంది. ఆ తరువాత నేపాల్ లోణి జనకపురి చేరుతుంది. అక్కడ రామ జానకి ఆలయం, సీతారామ వివాహ మండపం, ధనుష్ ధామం చూస్తారు. మరునాడు పునౌర ధామం చూసి కాశీకి బయలుదేరతారు. కాశీలో యాత్రికులు సారనాథ్, కాశీ విశ్వనాథ్ ఆలయం, తులసీ ఆలయం, సంకట మోచ హనుమాన్ ఆలయం చూస్తారు. వారణాసి నుంచి బస్సులో బయలుదేరి ప్రయాగ రాజ్ వెళతారు. అక్కడం సంగం, శంకర విమాన మండపం, హనుమాన్ ఆలయం, భరద్వాజ ఆశ్రమం చూస్తారు. ప్రయాగ రాజ్ తరువాత 7 వ రోజున రైలు ఢిల్లీకి తిరిగి వస్తుంది. ఆ విధంగా యాత్రికులు దాదాపు 2500 కిలోమీటర్ల దూరం ప్రయాణించి వస్తుంది.

ఈ పాకేజ్ మరింత ఆకర్షణీయంగా ఉండేలా చేసి ఎక్కువమంది ప్రజలకి అందుబాటులో ఉండేట్టు చూస్తూ ఐ ఆర్ సీ టీ సీ వారు పేటీఎమ్, రేజర్ పే లాంటి పేమెంట్ గెట్ వే లతో కలిసి ఈఎం ఐ చెల్లింపు అవకాశాలను అందుబాటులో ఉంచింది. దీనివలన 3,6,9,12,18 లేదా 24 నెలవారీ ఈఎంఐ చెల్లింపులు వాడుకొని ఎక్కువమంది యాత్ర చేస్తారు. ఈ చెల్లింపులు డెబిట్/క్రెడిట్ కార్డులు వాడుకోవచ్చు. 18 ఏళ్ళు పైబడ్డ యాత్రికులకు కోవిడ టీకాలు తప్పనిసరి.

భారత్ గౌరవ టూరిస్ట్ రైలు ప్రారంభించటమన్నది స్వదేశీ పర్యాటకాన్ని ప్రోత్సహించటానికి భారత ప్రభుత్వం చేపట్టిన 'దేఖో అప్నా దేశ్' కార్యక్రమంలో భాగం. ఒక్కో వ్యక్తికి టికెట్ ధర రూ. 39,775/- ఉంటుంది. ఏడు రోజుల పాటు సాగే ఈ యాత్రలో రాత్రి బస, శాకాహార భోజనం, స్థానిక రవాణా, ప్రయాణ బీమా, గైడ్ ఖర్చు లాంటివి కలిసే ఉంటాయి.

# గిరిజనులతో మంత్రి అంబటి డ్యాన్స్



అమరావతి: జనవరి 14:మరోసారి డ్యాన్స్ చేశారు మంత్రి అంబటి రాంబాబు. ఏపీలో సంక్రాంతి వేడుకలు జోరుగా సాగుతున్నాయి. శనివరం తెల్లవారుజాము నుంచే భోగి మంటలు, హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల విన్యాసాలు, రంగవల్లులతో ప్రజలు వేడుకలను జరుపుకుంటున్నారు. మరోవైపు సత్తెనపల్లిలో నిర్వహించిన బోగిమంటల కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే, మంత్రి అంబటి రాంబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన భోగి మంటలు వేశారు. అనంతరం గిరిజనులతో కలిసి ఆటపాటలతో హుషారెత్తించారు. ఈ వేడుకల్లో ఆయన ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

# ముగ్గుల పోటీలు సాంప్రదాయాలకు ప్రతీకలు

## -నెమరుగొమ్ముల ప్రవీణ్ రావు ,సర్పంచ్.



మహబూబాబాద్, జనవరి 14 (నేటినిజం ప్రతినిధి): ముగ్గుల పోటీలు సంస్కృతికి, సాంప్రదాయాలకు ప్రతీకలు అని వడ్డే కొత్తపల్లి సర్పంచ్ నెమరుగొమ్ముల ప్రవీణ్ రావు అన్నారు. పెద్దవంగర మండలంలోని వడ్డే కొత్తపల్లి గ్రామంలో తెలంగాణ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ జరిగిన ముగ్గుల పోటీల్లో గెలుగుపొందిన వారికి ముఖ్య అతిధిగా నెమరు గొమ్ముల శైలరావు శ్రీనివాస్ చేతుల మీదుగా ప్రథమ బహుమతి పల్లపు కావ్యకు, ద్వితీయ బహుమతి గుడ్ల మౌనిక, తృతీయ బహుమతి దివ్య లకు అందజేయటం జరిగింది. అలాగే పాల్గొన్న అందరికీ కూడా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ నెమరుగొమ్ముల ప్రవీణ్ రావు మాట్లాడుతూ.. మహిళలు ఉదయం పూట ఇళ్ళ ముందు ముగ్గులు వేయడం మంచి వ్యాయామమన్నారు. దీంతోపాటు మహిళల్లో సృజనాత్మకత పెరుగుతుందన్నారు. ముగ్గుల పోటీలు ఐక్యతకు, ఆప్యాయతకు నిదర్శనమన్నారు. సంక్రాంతి పండుగ ప్రకృతి పండుగ అని తెలిపారు. సాంస్కృతిక అంశాలు మానసిక వికాసానికి, శారీరక ఆరోగ్యానికి, ఏకాగ్రతకు ఎంతగానో దోహదపడుతాయని తెలియజేశారు. అనంతరం న్యాయ నిర్ణయేతలుగా పెద్దవంగర మండల ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు బోగోజు భద్రయ్య చారి, ప్రధాన కార్యదర్శి పానుగోతు బాలాజీ నాయక్ లను శాలువాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్, వార్డ్ మెంబర్లు మల్లేష్, మాజీ ఎంపీటీసీ దంతాలపల్లి రవి, తెలంగాణ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు కిరణ్ చారి, ఉపాధ్యక్షులు మద్దెల స్వామి, కార్యవర్గ సభ్యులు, నాయకులు ఉపేందర్, మల్లయ్య, వెంకటేశ్వర్లు, రమేష్, బీరన్న,సందీప్, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# దేశ చారిత్రాత్మక సభకు ఖమ్మం వేదిక కావడం అదృష్టం : మంత్రి హరీశ్‌రావు

ఖమ్మం, జనవరి 14: (నేటినిజం ప్రతినిధి): దేశ చారిత్రాత్మక సభకు ఖమ్మం వేదిక కావడం అదృష్టమని రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. ఈ నెల 18న ఖమ్మం వేదికగా జరగబోయే బీఆర్ఎస్ ఆవిర్భావ సభకు సంబంధించిన సన్నాహక సమావేశంలో మంత్రి హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు.

ఉద్యమ పార్టీ నేడు జాతీయ పార్టీగా రూపాంతరం చెందింది అని హరీశ్‌రావు తెలిపారు. నేడు తెలంగాణ ఆచరించింది.. రేపు దేశమంతా అనుసరిస్తోందన్నారు. మన మిషన్ భగీరథను కేంద్రం దేశమంతా విస్తరిస్తోందని తెలిపారు. మిషన్ కాకతీయను అమృత్ సరోవర్ పేరుతో అమలు చేస్తుందని చెప్పారు. రైతుబంధును కేంద్రం పీఎం కిసాన్ పేరుతో అమలు చేస్తుందని గుర్తు చేశారు. గ్రామాలకు అవార్డులు ఇస్తే 10కి పది తెలంగాణకే వచ్చాయన్నారు.

మతతత్వ పార్టీలకు ప్రజలు బుద్ధి చెప్పాలని సూచించారు. మతతత్వ పార్టీలకు ఎవరైనా ఓటు వేస్తారా? అని ప్రశ్నించారు. బీజేపీని సాగనంపితేనే ప్రభుత్వ రంగ సంస్థలకు మనుగడ ఉంటుందని స్పష్టం చేశారు. దేశంలో 18 లక్షల పోస్టులు ఖాళీలుంటే ఒక్క ఉద్యోగాన్ని కూడా భర్తీ చేయడం లేదన్నారు. ఉద్యోగాలు ఇచ్చే భారత్ రాష్ట్ర సమితి కావాలా..? ఉద్యోగాలు తీసేసే బీజేపీ కావాలా? అని హరీశ్‌రావు ప్రశ్నించారు.

# టీటీడీకి రూ.80 లక్షల విలువైన లారీలు విరాళం



తిరుపతి, జనవరి 14: తిరుమలలో శ్రీవారి సేవకు గాను టీవీఎస్ సంస్థ రెండు లారీలను విరాళంగా అందజేసింది. సంస్థ వైస్ ప్రెసిడెంట్ చెన్నైకి చెందిన సెల్వం ఏసీ సౌకర్యంతో కూడిన రెండు కూరగాయల లారీలను శనివారం టీటీడీ ఈవో ధర్మారెడ్డికి అందజేశారు. ఈ వాహనాల విలువ రూ.80 లక్షలని దాత తెలిపారు. ముందుగా శ్రీవారి ఆలయం ఎదుట కొత్త వాహనాలకు పూజలు నిర్వహించిన లారీ తాళం చెవులను ఈవోకు అందజేశారు.

ఈ సందర్భంగా ఈవో మీడియాతో మాట్లాడుతూ అన్నప్రసాద కార్యకలాపాలకు కూరగాయలను తీసుకెళ్లేందుకు ఏసీతో ఈ వాహనాలను ప్రత్యేకంగా రూపొందించినట్లు తెలిపారు. దాతలకు శ్రీవారి ఆశీస్సులు మెండుగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిఐ జానకిరామిరెడ్డి పాల్గొన్నారు.

# ఆ సీటుపై హామీ.. మళ్లీ బీఆర్ఎస్ లోకి తుమ్మల

హైదరాబాద్ జనవరి 14 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ): ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ నుంచి పార్టీ మారడానికి తుమ్మల ప్రయత్నిస్తున్నారన్న వాదనలకు తెరపడింది. అభివృద్ధి పనుల ప్రారంభం కోసం సీఎం కేసీఆర్ ఖమ్మం వచ్చిన వేళ అసమ్మతికి తెరదించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కలెక్టర్ భవనాన్ని పార్టీ కార్యాలయాన్ని కూడా కేసీఆర్ ప్రారంభించారు. అయితే ఆర్థిక మంత్రి టి హరీశ్రావును ఆయన నివాసంలో కలిసిన ఒక రోజు తర్వాత మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సిఎం కేసీఆర్ సమావేశానికి రావడంతో అసమ్మతికి చెక్ పడింది.. ఈ సమావేశానికి మంత్రులు పువ్వాడ అజయ్కుమార్ వేముల ప్రశాంత్రెడ్డి ఎంపీ నామా నాగేశ్వరరావు హాజరయ్యారు. బీజేపీలోకి చేరిపోతాడని భావించిన తుమ్మల సడెన్ గా ఎందుకు మారారు? ఎందుకు ట్రాక్ చేంజ్ చేశాడన్నది ప్రశ్న. రాబోయే ఎన్నికల్లో టికెట్ పై హామీ లేక ప్రస్తుతం కాంగ్రెస్ ఎమ్మెల్యే బీఆర్ఎస్ లో చేరడంతో ఇక దక్కదని బీజేపీలో చేరుదామని తుమ్మల భావించాడు. అయితే తాజాగా కేసీఆర్ ఎంట్రీ ఇచ్చి ఈ సీటు విషయంలో హామీ ఇచ్చినట్టు తెలుస్తోంది. తనకు గౌరవం లేని చోట ఉండనని ఇప్పటికే పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బీజేపీలోకి వెళ్లేందుకు ప్రయత్నించాడు. ఆయన దారిలోనే తుమ్మల నాగేశ్వరరావు కూడా వరుస మీటింగులు పెట్టి అనుచరులతో సమాలోచనలు జరిపారు. అయితే కేసీఆర్ సభ ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు ఖమ్మం వచ్చిన మంత్రి హరీష్ రావు స్వయంగా తుమ్మల ఇంటికి వెళ్లి భోజనం చేశారు. ఏకాంతంగా మాట్లాడారు. అనంతరం కేసీఆర్ కూడా తుమ్మలను వెంటబెట్టుకొని తిరిగారు. సీటుపై హామీ ఇచ్చినట్టు సమాచారం. దీంతో కొంతకాలంగా బీఆర్ఎస్ పై అసంతృప్తితో ఉన్న తుమ్మల మళ్లీ పార్టీలైన్ లోకి వచ్చినట్టేనని చర్చ సాగుతోంది. పాలేరు నుంచి పోటీ చేసేందుకు షర్మిల చాలా సుముఖంగా ఉండటంతో 2023లో ఈ నియోజకవర్గం విచిత్రమైన టఫ్ ఫైట్కు సాక్షిగా మారనుంది. గత ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు కాంగ్రెస్ అభ్యర్థి కందాల ఉపేందర్ రెడ్డిపై పోటీ చేసి ఓడిపోయారు. ఇప్పుడు కందాల ఉపేందర్ రెడ్డి కూడా బీఆర్ఎస్లో చేరారు.

# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో కేంద్రం సహకార బంధం!



న్యూఢిల్లీ, జనవరి 14: కేంద్ర పరిపాలనా సంస్కరణలు, ప్రజా ఫిర్యాదుల శాఖ (డి.ఎ.ఆర్.పి.జి.), ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మధ్య సహకారం కోసం ఒక ప్రణాళికను రూపొందించడానికి ఆరుగురు సభ్యుల డి.ఎ.ఆర్.పి.జి. ప్రతినిధి బృందం 2023 జనవరి 12న విజయవాడ సందర్శించింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆహ్వానం మేరకు, డి.ఎ.ఆర్.పి.జి. కార్యదర్శి వి.శ్రీనివాస్ నేతృత్వంలో ఈ బృందం విజయవాడకు చేరుకుంది. ఈ సందర్భంగా ఎ.పి. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డితో, ఎ.పి. సాధారణ పరిపాలనా శాఖ (జి.ఎ.డి.) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్, తదితర సీనియర్ అధికారులతో డి.ఎ.ఆర్.పి.జి. ప్రతినిధి బృందం అధికారిక సమావేశాలు జరిపింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ జవహర్ రెడ్డిని ఈ సందర్భంగా డి.ఎ.ఆర్.పి.జి. కార్యదర్శి వి. శ్రీనివాస్ అభినందించారు. సుపరిపాలనా వారం- 2022 పేరిట చేపట్టిన కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేసినందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కూడా ఆయన ప్రశంసించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారం లక్ష్యంగా స్పందన పేరిట సమగ్రమైన ప్రత్యేక వ్యవస్థను ఎ.పి.లో అమలు చేస్తున్నారని ఆయన అభినందించారు. ఇ-ఆఫీస్ పద్ధతులను విస్తృత స్థాయిలో చేపట్టి, నేషనల్ ఇ-సర్వీసెస్ బట్వాడా మధింపు ప్రక్రియ-2021 కార్యక్రమం కింద పటిష్టమైన పనితీరు కోసం ఈ వ్యవస్థను అమలు చేశారని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రజా పాలనా వ్యవస్థలో విశిష్టత కోసం ప్రధానమంత్రి అవార్డులు-జాతీయ ఇ-గవర్నెన్స్ అవార్డుల పథకం కింద అవార్డు విజేతలుగా నిలిచిన అనేక సుపరిపాలనా నమూనాలను ఆంధ్రప్రదేశ్ అమలు చేయడం కూడా అభినందనీయమని ఆయన ఈ సందర్భంగా ఆయన అన్నారు.

డి.ఎ.ఆర్.పి.జి. ప్రతినిధి బృందం అమరావతిలోని కాజా ప్రాంతంలో ఆంధ్రప్రదేశ్ మానవ వనరుల అభివృద్ధి సంస్థను (హెచ్.ఆర్.డి.ఐ.ని) సందర్శించి, అక్కడి సీనియర్ అధికారులతో సమావేశమైంది. సేవోత్తం పథకం కింద ఆంధ్రప్రదేశ్‌లో ఫిర్యాదుల పరిష్కార విభాగం అధికారుల సామర్థ్యం మెరుగుదల కార్యక్రమాల నిర్వహణ, వార్షిక ప్రణాళికపై ఈ సమావేశంలో చర్చించారు. 2023 జనవరి నుంచి మార్చి నెల వరకు, 5,000 మంది ఫిర్యాదుల పరిష్కార విభాగం అధికారులకు సామర్థ్యాల నిర్మాణ కార్యక్రమాన్ని వర్తింపజేయడానికి 50 వరకూ సేవోత్తం నమూనాలను ఈ సందర్భంగా నిర్వహిస్తారు. 2023-24వ సంవత్సరం నుంచి రాష్ట్రంలో సేవోత్తం పథకాన్ని మరింతగా విస్తరించనున్నారు.

అనంతరం నంబూరులోని గ్రామ సచివాలయాన్ని కూడా డి.ఎ.ఆర్.పి.జి. ప్రతినిధి బృందం సందర్శించింది. పౌర ప్రయోజనాలే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తున్న పరిపాలనా నమూనాలలోని ఉత్తమ పద్ధతుల గురించి ఈ బృందం అడిగి తెలుసుకుంది.

అనంతరం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డిని ఈ ప్రతినిధి బృందం కలుసుకుంది. పరస్పర సహకారం కోసం ప్రతిపాదిత ప్రణాళికను గురించి ఆయనకు వివరించింది. ప్రతినిధి వర్గం చూపిన చొరవను ముఖ్యమంత్రి కూడా ప్రశంసించారు. పౌర ప్రయోజనాలకోసం ఆంధ్రప్రదేశ్ అమలు చేస్తున్న పరిపాలనా నమూనాలపై ముఖ్యమంత్రి తన ఆలోచనలను తెలియజేశారు. డేటా అనలిటిక్స్‌తో పాటు ఫిర్యాదుల పరిష్కార నాణ్యతపై దృష్టి సారించడంతో స్పందన పోర్టల్ మరింత బలోపేతం కాగలదని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఇంకా గ్రామ స్థాయిలో ఇ-సేవలు, ప్రత్యక్ష నగదు బదిలీ (డి.బి.టి.) సేవల సమగ్ర శ్రేణిని అందించడానికి, గ్రామ స్థాయిలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాల (ఎస్.డి.జి.ల) పురోగతిని పర్యవేక్షించడానికి గ్రామ సచివాలయాలను అభివృద్ధి చేసినట్టు ఆయన చెప్పారు. ఇంటర్నెట్ అనుసంధానం అనేది సవాలుగా మిగిలిపోయిందని, భారత్ నెట్ కవరేజీని విస్తరించడంపై కేంద్ర ప్రభుత్వం దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. డిజిటల్ పరిజ్ఞాన సాధికారత ద్వారా పౌరులను ప్రభుత్వానికి చేరువ చేసే అంశంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దృష్టిని సారించిందని అన్నారు. సంస్థల డిజిటల్ పరివర్తన గ్రామ స్థాయి కార్యక్రమాల సామాజిక తనిఖీ ద్వారా జవాబ్దారీతనం, పారదర్శకత మెరుగుపడిందని ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్ పర్యటనకు వచ్చిన ప్రతినిధి బృందంలో డి.ఎ.ఆర్.పి.జి. కార్యదర్శి వి.శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి ఎన్.బి.ఎస్..రాజ్‌పుత్, డైరెక్టర్లు ఎస్.కె. మీనా, కె. సంజయన్, ఉప కార్యదర్శి పార్థసారథి భాస్కర్, అండర్ సెక్రెటరీ సంతోష్ కుమార్ తదితరులు ఉన్నారు.

# ప్రధానమంత్రి స్వనిధి పథకం కింద గత రెండు సంవత్సరాలలో రెండు విడతలుగా 40.07 లక్షల రుణాలకు సంబంధించి 5.32 లక్షల మంది లబ్ధిదారులకు పంపిణీ

న్యూఢిల్లీ, జనవరి 14:37.70 కోట్ల డిజిటల్ లావాదేవీలు చేశారని వీటి విలువ 45,000 కోట్ల రూపాయలకు పైగా ఉంటుంది. గృహ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వశాఖ లబ్ధిదారులకు 23.02 కోట్ల రూపాయలను క్యాష్ బ్యాక్ కింద ఇచ్చింది. డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహించేందుకు ఈ ఏర్పాటు చేశారు"అని హర్దీప్ పూరి తెలిపారు.

పి.ఎం .స్వనిధి పథకం వీధివ్యాపారులకు తమ పనికి గుర్తింపు లభించేలా చేస్తోంది. వీరికి లెటర్స్ ఆఫ్ రెకమండేషన్లు అందిస్తున్నారు. దీనివల్ల వారు సులభంగా రుణాలు పొందగలుగుతున్నారు. దీనికితోడు, పరిచయ్ బోర్డు ను ఇవ్వడం జరిగింది. ఇది వారికి ఒక రకమైన గుర్తింపును, గౌరవాన్ని ఇస్తోంది. ఈ బోర్డులు వీధివ్యాపారులకు సులభతర వ్యాపారానికి ఉపకరిస్తాయి. అలాగే వారు అనవసర వేధింపులకు గురికాకుండా ఉండేందుకు ఉపకరిస్తాయి. వీధివ్యాపారుల 12 వ జాతీయ ఫుడ్ ఫెస్టివల్ ప్రారంభోత్సవం సందర్భంగా మాట్లాడుతూ శ్రీ హర్దీప్ ఎస్ పూరి ఈ విషయాలు చెప్పారు. ఈ కార్యక్రమాన్ని నేషనల్ అసోసియేషన్ ఆఫ్ స్ట్రీట్ వెండర్స్ ఆఫ్ ఇండియా (ఎన్ ఎ ఎస్ వి ఐ) నిర్వహిస్తోంది. వీధివ్యాపారులు దేశం నలుమూలల నుంచి వచ్చి తమ తమ వంటకాలను ప్రదర్శించడానికి ఇది మంచి వేదికగా ఉపయోగపడుతోంది.

"ఈ కార్యక్రమం ద్వారా ప్రజలు స్థానిక వంటలను రుచిచూడడానికి వీలు కలుగుతుంది. అలాగే వీధివ్యాపారుల కు సంబంధించి వివిధ విజయగాథలను ముందుకు తెచ్చేందుకు ఒక మంచి ఆలోచన కూడా. "అని హర్దీప్ ఎస్ పూరి తెలిపారు. "ఈ వేదిక వీధివ్యాపారులకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలను కల్పించే అవకాశం కూడా ఉంది. ప్రస్తుతం దేశంలో పెద్ద సంఖ్యలో వ్యాపార సంస్థలు, స్టార్టప్లు వస్తున్నాయి. స్వయం ఉపాధి గొప్పతనాన్ని గుర్తించడం జరుగుతోంది. సూక్ష్మ ఆర్థిక వ్యవస్థలోని వెండర్ల ప్రాధాన్యతను అర్థం చేసుకుని వారిని అభినందించాల్సి ఉంది."అని ఆయన అన్నారు.

ఫుడ్ డెలివరీ ప్లాట్ఫారంలు అయిన జోమాటో, స్విగ్గీ తదితర సంస్థలతో టై అప్ గురించి ప్రస్తావిస్తూ మంత్రి, పి.ఎం. స్వనిధి 9,326 మంది వీధివ్యాపారులను స్విగ్గి, జొమాటో వంటి ఫుడ్ డెలివరీ ప్లాట్ఫారంలతో అనుసంధానం చేసినట్టు చెప్పారు. 2023 జనవరి 9 నాటికి ఈ ప్లాట్ ఫారంలపై 21.93 కోట్ల రూపాయల విలువగల అమ్మకాలు జరిగాయని అన్నారు. ఇలాంటి భాగస్వామ్యం ద్వారా అటు వెండర్లకు , వినియోగదారులకు విస్తృత మార్కెట్ అందుబాటులోకి వస్తుందని అన్నారు.

ప్రభుత్వం ఇటీవలి సంవత్సరాలలో తీసుకున్న పలు సంక్షేమ పాలనా చర్యల గురించి వివరిస్తూ మంత్రి, కేంద్రంలోని శ్రీ నరేంద్ర మోదీ ప్రభుత్వం, రూపొందించే విధానాలలో ప్రజల సంక్షేమం ఎల్లప్పుడూ పునాది గా ఉంటుందని చెప్పారు. పౌర కేంద్రిత పథకమైన పి.ఎం.స్వనిధి ఇందుకు నిదర్శనమని ఆయన అన్నారు."అందరి గౌరవాన్ని పెంపొందింప చేయాలన్నది మా అభిమతం.అలాగే ప్రతి ఒక్కరి పాత్రను, వారి సేవలకు గుర్తింపు లభించాలన్నది మా విధానం.మన సమాజంలోని పేదలు, అణగారిన వర్గాలు ప్రత్యేకించి పట్టణాలు నగరాలలోని వారు ప్రభుత్వం తీసుకువచ్చిన పలు పథకాల ద్వారా ఎంతో ప్రయోజనం పొందారు."అని ఆయన అన్నారు.

# అభివృద్ధిలో కాంట్రాక్టర్లు భాగస్వామ్యం కావాలి : మంత్రి జగదీశ్‌రెడ్డి



సూర్యాపేట : తెలంగాణా లో జరుగుతున్న అభివృద్ధి లో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి కాంట్రాక్టర్లకు పిలుపునిచ్చారు. తెలంగాణా విద్యుత్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ రూపొందించిన 2023 డైరీ, క్యాలెండర్ ను సూర్యాపేట క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. మంత్రి మాట్లాడుతూ కొత్త జిల్లాల ఏర్పాటు వల్ల విద్యుత్ కాంట్రాక్టర్లతో పాటు యావత్ రైతాంగానికి ఎంతో లాభం చేకూరిందన్నారు. సుదూర ప్రాంతాల నుంచి ట్రాన్స్‌ఫార్మర్లు, ఇతర పరికరాలు సరఫరా చేసే భారం తప్పిందని గుర్తు చేశారు. యావత్ భారత దేశంలో వ్యవసాయానికి 24 గంటల నిరంతర ఉచిత విద్యుత్ నందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణా యే అని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సంకల్ప సిద్ధితో తెలంగాణ అన్ని రంగాల్లో దూసుకెళుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘము రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యస్ కే మాజిద్ , తెలంగాణా విద్యుత్ లైసెన్సింగ్ బోర్డ్ డైరెక్టర్ పర్వతాలు, అసోసియేషన్ సూర్యాపేట ప్రెసిడెంట్ వేణుగోపాల్, హుజుర్‌నగర్ ప్రెసిడెంట్ జానకి రామిరెడ్డి, నల్గొండ ప్రెసిడెంట్ యాదగిరి, సత్తిరెడ్డి,వహీద్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నాగబాబు మనిషి పెరిగాడే కానీ బుద్ధి పెరగలేదు

## - నాగబాబుపై మరోమారు రోజా సంచలన వ్యాఖ్యలు

అమరావతి జనవరి 14 (ఎక్స్ ప్రెస్ న్యూస్);జనసేన పార్టీ ముఖ్య నేత మెగా బ్రదర్ నాగబాబు ఏపీ మంత్రి రోజా మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. నాగబాబుపై మరోమారు రోజా సంచలన వ్యాఖ్యలు చేశారు నాగబాబు మనిషి పెరిగాడే కానీ బుద్ధి పెరగలేదని హాట్ కామెంట్స్ చేశారు. పవన్ కల్యాణ్ ఒక పొలిటికల్ జోకర్ అని ఆయన గురించి మాట్లాడటం వేస్ట్ అని తెలిపారు. ఇప్పటికైనా ఆయన ఫ్యాన్స్ పవన్ నిజ స్వరూపం తెలుసుకోవాలని రోజా సూచించారు. తన పార్టీ అన్ని చోట్లా పోటీ చేయలేదనే విషయాన్ని ఆయనే స్వయంగా చెప్పాడన్నారు. ఈ పండుగకు చిరంజీవికి వాల్తేరు వీరయ్య రూపంలో బాలకృష్ణకు వీర సింహారెడ్డి రూపంలో డబ్బులు వస్తుంటే పవన్ కల్యాణ్ కు మాత్రం చంద్రబాబు నుంచి కలెక్షన్లు వచ్చాయని రోజా ఘాటు వ్యాఖ్యలు చేశారు. జనసేన నాయకులకు మాత్రం పాపం ఏమీ అందలేదన్నారు. జగన్లా తాను పోటీ చేయలేనని గెలవలేనని పవన్ కల్యాణ్ ఒప్పుకున్నాడని రోజా హాట్ కామెంట్స్ చేశారు. 175 స్థానాల్లో అభ్యర్థులను పెట్టలేనని మొన్నటి మీటింగులో ఆయనే చెప్పుకున్నారని రోజా గుర్తు చేశారు. తమ మంత్రులను తిట్టడానికే పవన్ మీటింగు పెట్టాడన్నారు. చంద్రబాబును మోయడానికే పవన్ రాజకీయాల్లోకి వచ్చినట్టు ఉందని హాట్ కామెంట్స్ చేశారు. చిరంజీవి రాజకీయాల్లో లేరని.. ఆయనను తాను విమర్శించబోనని తెలిపారు. చిరంజీవిని హీరోగా తాను అభిమానిస్తానని చెప్పారు. ప్రతిపక్షాల చెత్త ఆలోచనలను భోగి మంటల్లో వేశానని తెలిపారు. ప్రజారంజకంగా పరిపాలిస్తున్న జగన్ పాలనలో ప్రజలకు ప్రతిపక్షాల అవసరమే లేదని రోజా తెలిపారు. అడగకుండానే అమ్మలాగా ప్రజలకు వైఎస్ జగన్ అన్నీ అందిస్తున్నారని కొనియాడారు. కల్చరల్ మినిస్టర్ గా పండుగ జరుపుకోవడం తనకు ఆనందంగా ఉందని వెల్లడించారు. సంక్షేమం అభివృద్ధిలో రాష్ట్రాన్ని నంబర్ వన్ గా జగన్ తీర్చిదిద్దుతున్నారని స్పష్టం చేశారు. అందుకే ప్రతిపక్షాలు పిచ్చిపట్టి ఏం చేయాలో తెలియక జగన్ పై విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. తనను పవన్ కల్యాణ్ డైమండ్ రాణి అని వ్యాఖ్యానించడంపై రోజా కౌంటర్ ఇచ్చారు. పవన్ ను పొలిటికల్ జోకర్ అని ఎద్దేవా చేశారు. అలాగే ఇటీవల తనను మునిసిపాలిటీ చెత్త కుప్పతో పోల్చిన నాగబాబుపైన రోజా ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఆయనకు వయసు పెరిగిందే బుద్ధి పెరగలేదన్నారు.

# 2024లో బీజేపీ 50 సీట్లు కోల్పోతుంది: శశి థరూర్

కోజికోడ్, జనవరి 14: 2024లో జరగబోయే లోక్‌సభ ఎన్నికల్లో.. గత ఎన్నికలతో పోలిస్తే బీజేపీ 50 సీట్లు కోల్పోతుందని కాంగ్రెస్ నేత శశి థరూర్ తెలిపారు. 2019 నాటి ఫలితాలను ఆ పార్టీ రిపీట్ చేయడం అసాధ్యమని ఆయన అన్నారు. కేరళ లిటరేచర్ ఫెస్టివల్‌లో ఆయన మాట్లాడారు. బీజేపీ ఆధిపత్యమే ఉన్నా.. చాలా రాష్ట్రాల్లో ఆ పార్టీ పట్టు కోల్పోతున్నట్లు ఆయన తెలిపారు. కేంద్ర సర్కార్‌ను కూడా ఆ పార్టీ కోల్పోవడం అసాధ్యమేమీ కాదన్నారు.

2019 ఎన్నికల్లో హర్యానా, గుజరాత్, రాజస్థాన్ రాష్ట్రాల్లో బీజేపీ దాదాపు అన్ని సీట్లు గెలిచిందని, బీహార్, మధ్యప్రదేశ్, మహారాష్ట్రల్లోనూ కొన్ని సీట్లు గెలిచిందని, ఇక బెంగాల్‌లో ఆ పార్టీ 18 సీట్లు గెలిచినట్లు థరూర్ తెలిపారు. కానీ 2024లో బీజేపీకి ఆ మెజారిటీ రాదు అని ఆయన అన్నారు. గత లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ 303 సీట్లు గెలిచిన విషయం తెలిసిందే. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కేవలం 52 సీట్లలో మాత్రమే విజయం సాధించింది.

# ఖమ్మంలో బీఆర్ఎస్ బహిరంగ సభను విజయవంతం చేయాలి : మంత్రి సత్యవతి



మహబూబాబాద్, జనవరి 14 (నేటినిజం ప్రతినిధి): ముఖ్యమంత్రి కేసీఆర్ దేశానికి సేవ చేసేందుకు ఈనెల 18న ఖమ్మంలో నిర్వహిస్తున్న బీఆర్ఎస్ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని రాష్ట్ర గిరిజన స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్ పిలుపునిచ్చారు. శనివారం మహబూబాబాద్‌లో ముఖ్య నాయకులు,ప్రజా ప్రతినిధులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు.

జిల్లా నుంచి లక్షా 20 వేల మందిని సభకు తరలించే విధంగా ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో అన్ని రంగాల్లో ముందుకు దూసుకు వెళ్తుందని తెలిపారు. ఎవరెన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన బీఆర్ఎస్‌కు ఎదురు లేదని అన్నారు. కొంతమంది సన్నాసులు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని చూసి ఓర్వలేక అవాకులు చెవాకులు పేలుతున్నారని ఆరోపించారు. అలాంటి వారికి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని తెలిపారు.

తెలంగాణ రాకముందు, వచ్చిన తరవాత ఎలాంటి అభివృద్ధి జరిగింది అనే విషయాన్ని అందరూ బేరీజు వేసుకోవాలని సూచించారు. 24 గంటల ఉచిత కరెంట్ వల్ల ఏటా రూ. 10,500 కోట్లను డిస్కం లకు చెల్లిస్తున్నామని వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల సాగు, తాగుకు పుష్కలంగా నీళు అందుతున్నాయని పేర్కొన్నారు. సమావేశంలో జడ్పీ చైర్మన్ కుమారి అంగోత్ బిందు, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి నూకల నరేశ్ రెడ్డి, జిల్లా మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ ఫరీద్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మరోసారి వస్తున్నా మీకోసం.. చంద్రబాబు యాత్రకు రెడీ

అమరావతి: జనవరి 14:2014 ఎన్నికలకు ముందు వస్తున్నా మీకోసం.. అంటూ చంద్రబాబు ఏపీలో పాదయాత్ర బస్సు యాత్ర కలిపి చేసినవిషయం తెలిసిందే. కొంత దూరం పాదయాత్ర.. దానికి అవకాశం లేనప్పుడు బస్సు యాత్ర ద్వారా ప్రజల మధ్యకు వచ్చారు. ఇది వర్కవుట్ అయింది. చంద్రబాబును అధికారంలోకి తీసుకువచ్చింది. దీనికి అనేక ఈక్వేషన్లు కూడా కలిసి వచ్చాయి. ఇక ఇప్పుడు వచ్చే ఎన్నికలకు సంబంధించి చంద్రబాబు మరోసారి వస్తున్నా మీకోసం.. యాత్రకు రెడీ అవుతున్నట్టు పార్టీ వర్గాల నుంచి సమాచారం. అదేంటి.. ? ఇప్పటికే నారా లోకేష్ పాదయాత్ర కు రెడీ అవుతున్నారు కదా! అనే చర్చ ఉంది.

కానీ నారా లోకేష్పాదయాత్రను వైసీపీ రాజకీయం చేసి.. దీని తీవ్రతను తగ్గించే ప్రయత్నం చేస్తుందని.. తద్వారా ఇది.. యువతకుమాత్రమే చేరుతుందని.. ఫలితంగా మధ్యతరగతి వర్గం.. గ్రామీణుల సెంటిమెంటును రాజేయడం.. ఇబ్బందేనని పార్టీ వర్గాలు అంటున్నాయి. ఈ నేపథ్యంలోనే చంద్రబాబు మరోసారి తనే రంగంలోకి దిగి.. ప్రజల్లో బాగా పాపులారిటీ సాధించిన వస్తు న్నా మీకోసం.. నినాదాన్ని లైవ్లో ఉంచి.. యాత్ర చేపట్టాలని భావిస్తున్నారట. అయితే.. ఈసారి మాత్రం ఇది పూర్తిగా బస్సుకే పరిమితం అవుతుందని అంటున్నారు. ఎందుకంటే.. పాదయాత్ర కంటే కూడా బస్సు యాత్ర ద్వారా.. ఎక్కువ ప్రాంతాలుకవర్ చేసేందుకు అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. ఇక అదేసమయంలో చంద్రబాబు స్వయంగా రంగంలోకి దిగితే..వచ్చే రెస్పాన్స్ భిన్నంగా ఉంటుందని.. మధ్యతరగతి వర్గాలు వెంటనే ఆకర్షితులు అవుతారని కూడా పార్టీ నేతలు లెక్కలు వేసుకుంటున్నారు. ఈ క్రమంలోనే వస్తున్నా మీకోసం యాత్రపై సంప్రదింపులు జరుగుతున్నాయని.. పార్టీనేతలతో గత రెండు రోజులు చంద్రబాబు ఇదే విషయంపై చర్చించారని అత్యంత విశ్వసనీయ వర్గాల సమాచారం. మరి ఏం చేస్తారో చూడాలి.




## శోషరస ఫైలేరియాసిస్ (ఎల్ఎఫ్) నిర్మూలనకు భారతదేశ రోడ్మ్యాప్పై
# కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవియా అధ్యక్షతన జాతీయ సదస్సు



న్యూఢిల్లీ, జనవరి 14:"భారత దేశానికి, శోషరస ఫైలేరియాసిస్ (ఎల్ఎఫ్) అనేది కొన్ని ఇతర దేశాల్లో లాగ నిర్లక్ష్యం చేసిన వ్యాధి కాదు, కానీ సమయానుకూలంగా నిర్మూలనకు ప్రాధాన్యత కలిగిన వ్యాధి. 2027 నాటికి శోషరస ఫైలేరియాసిస్ను నిర్మూలించడానికి భారతదేశం కట్టుబడి ఉంది, మిషన్ మోడ్, మల్టీ పార్టనర్, మల్టీ సెక్టార్, టార్గెటెడ్ డ్రైవ్ ద్వారా ప్రపంచ లక్ష్యానికి మూడు సంవత్సరాలు ముందుగా మేము రోడ్మ్యాప్ను రూపొందించాము". ఈ రోజు న్యూ ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్లో లింఫాటిక్ ఫైలేరియాసిస్ (ఎల్ఎఫ్) నిర్మూలనకు భారతదేశ రోడ్మ్యాప్పై జాతీయ సింపోజియం అధ్యక్షత వహించిన కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవియా ఈ విషయాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో నీతి ఆయోగ్ సభ్యుడు డాక్టర్ వీకే పాల్ కూడా పాల్గొన్నారు.

ఎల్ఎఫ్ని సకాలంలో నిర్మూలించాలనే భారతదేశ సంకల్పాన్ని పునరుద్ఘాటిస్తూ, భారతదేశం విభిన్న భౌగోళిక, సామాజిక-ఆర్థిక పరిమాణాలు ఉన్నప్పటికీ, ప్రతి ప్రాంతం, భాగస్వామికి దాని బలాలు ఉన్నాయని డాక్టర్ మన్సుఖ్ మాండవియా అన్నారు. ఈ ప్రయత్నాన్ని ముగించే దిశగా సాగుతున్నప్పుడు దానిని ఉపయోగించుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నామని డాక్టర్ మన్సుఖ్ మాండవియా నొక్కి చెప్పారు. జన్-భాగిదరి ద్వారా పోలియో రహితంగా ఉండవచ్చని భారతదేశం ప్రపంచానికి చాటి చెప్పిందని, ఎల్ఎఫ్ నిరోధం కూడా అదే విధానానికి పిలుపునిస్తుందని చెప్పారు. ఇక్కడ వివిధ మంత్రిత్వ శాఖలు, కేంద్రం, రాష్ట్రాలలోని విభాగాలు, ఎన్ జి ఓ లు, సిఎస్ఆర్ ద్వారా ప్రైవేట్ రంగం, సామాజికంగా ప్రభావవంతులు మొదలైనవి సేవా, సహయోగ్ స్ఫూర్తితో కలిసి వస్తారని ఆయన తెలిపారు. మన ప్రాధాన్యతలను గుర్తించడం, మన ప్రణాళికలను సమర్థవంతంగా అమలు చేయడానికి మన బలాలను ఉపయోగించడం ఆధారంగా మన స్వంత "భారత నమూనా"ని కలిగి ఉంటామని ఆయన తెలిపారు.

భారతదేశ అంత్యోదయ ఆలోచన విధానాన్ని పునరుద్ఘాటిస్తూ, నీతి ఆయోగ్ సభ్యుడు (ఆరోగ్యం) డాక్టర్ వికె పాల్, ఎల్ఎఫ్ సమాజంలోని నిర్దిష్ట భౌగోళికాలను, ఎక్కువగా పేద, అణగారిన వర్గాలను ప్రభావితం చేస్తుందని అన్నారు. ప్రభుత్వం చేసిన ఈ సమయానుకూలమైన, పునరుత్తేజిత జోక్యాన్ని అభినందిస్తూ, వ్యాధిగ్రస్తుల బ్యాక్లాగ్ను వీలైనంత త్వరగా క్లియర్ చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రత్యేక శిబిరాలు, ప్రైవేట్ రంగం, అభివృద్ధి భాగస్వాముల ప్రమేయం ద్వారా దేశంలోని మారుమూల ప్రాంతాలకు చేరుకోవడానికి వినూత్న పద్ధతులను కోరారు. తీవ్రతను తగ్గించడం. జాతీయ, రాష్ట్ర, జిల్లా, బ్లాక్ స్థాయిలలో స్థానిక పరిస్థితుల ఆధారంగా నిర్ణయం తీసుకోవడం, సామూహిక విజిబిలిటీ ప్రచారాల ద్వారా ఏకకాల పరిశోధనల ఆవశ్యకతను వివరించారు.

నాలుగు రాష్ట్రాలు (యుపి, ఒడిషా, తెలంగాణ, బీహార్) ది60% లింఫెడెమా కేసులను కలిగి ఉండగా, నాలుగు రాష్ట్రాలు (ఒడిషా, జార్ఖండ్, యుపి, బీహార్) ది 80% హైడ్రోసెల్ కేసులను కలిగి ఉన్నాయి.

కేంద్ర ఆరోగ్య కార్యదర్శి శ్రీ రాజేష్ భూషణ్ (వర్చ్యువల్ గా ), అదనపు కార్యదర్శి ఉ మిషన్ డైరెక్టర్ (ఎన్హెచ్ఎం) శ్రీమతి రోలీ సింగ్, జాయింట్ సెక్రటరీ శ్రీ రాజీవ్ మాంఝీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాలసీ రూపకర్తలు, సీనియర్ ప్రభుత్వ ప్రతినిధులు, సాంకేతిక నిపుణులు, పరిశోధన, అభివృద్ధి నిపుణులు పాల్గొన్నారు.

# ఆన్లైన్ గేమింగ్లో దేశంలోనే మొదటి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ షిల్లాంగ్లో ఏర్పాటు చేస్తాం: మంత్రి శ్రీ రాజీవ్ చంద్రశేఖర్



న్యూఢిల్లీ, జనవరి 14:ఆన్లైన్ గేమింగ్లో భారతదేశపు మొట్టమొదటి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ను 'సాఫ్ట్వేర్ టెక్నాలజీ పార్క్స్ ఆఫ్ ఇండియా' ద్వారా 'డిజిటల్ ఇండియా స్టార్టప్ హబ్' షిల్లాంగ్లో ఏర్పాటు చేస్తుందని కేంద్ర ఎలక్ట్రానిక్స్ ఉ సమాచార సాంకేతికత శాఖ సహాయ మంత్రి శ్రీ రాజీవ్ చంద్రశేఖర్ చెప్పారు. మార్చి 2023 నాటికి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు పూర్తవుతుందని వెల్లడించారు. భవిష్యత్ తరం ఆన్లైన్ గేమింగ్ వ్యవస్థను రూపొందించడానికి మొత్తం ఈశాన్య ప్రాంతంలోని అంకుర సంస్థలను, యువ పారిశ్రామికవేత్తలను ఆ కేంద్రం ఉత్తేజపరుస్తుందని భావిస్తున్నారు. "తదుపరి అంకుర సంస్థలు, యువ పారిశ్రామిక వేత్తలు షిల్లాంగ్, కోహిమా సహా ఈశాన్య భారతదేశం నుంచి రావాలన్నది ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ విజన్'' అని షిల్లాంగ్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో శ్రీ రాజీవ్ చంద్రశేఖర్ చెప్పారు. ఆన్లైన్ గేమింగ్కు సంబంధించిన ఐటీ నిబంధనలు 2021కు ముసాయిదా సవరణల మీద ఇటీవల ప్రజాభిప్రాయలను ఎలక్ట్రానిక్స్ ఉ సమాచార సాంకేతికత మంత్రిత్వ శాఖ కోరింది.

షిల్లాంగ్లోని సాఫ్ట్వేర్ టెక్నాలజీ పార్క్లో ప్రసంగిస్తున్న కేంద్ర మంత్రి శ్రీ రాజీవ్ చంద్రశేఖర్ప్రపంచవ్యాప్తంగా ఉత్పత్తులు, సేవలు, పరికరాల డిజిటలైజేషన్ వేగం పెరుగుతున్న నేపథ్యంలో, కోవిడ్ తర్వాత ఏర్పడిన డిజిటల్ నైపుణ్యాల ప్రాముఖ్యతను మంత్రి నొక్కివక్కాణించారు. "వేగంగా విస్తరిస్తున్న డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో ఉద్యోగాలు, వ్యవస్థాపకత అవకాశాలను దక్కించుకునేందుకు ఈశాన్య ప్రాంత యువతకు డిజిటల్ నైపుణ్యాలను అందించడం శ్రీ నరేంద్ర మోదీ ప్రభుత్వ నిబద్ధతకు చిహ్నం." అని మంత్రి చెప్పారు. అత్యాధునిక డిజిటల్ నైపుణ్యాలపై శిక్షణ ఇచ్చేందుకు నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఐటీ (నెలిట్) ఆధ్వర్యంలో షిల్లాంగ్లో ఆధునిక కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు మంత్రిత్వ శాఖ చేస్తున్న ప్రయత్నాల గురించి మంత్రి వివరించారు. ఈ కేంద్రం ఏర్పాటు కోసం 10 ఎకరాల ప్రాంగణం క్యాంపస్ త్వరలో సిద్ధం అవుతుంది, ఈశాన్య ప్రాంతంలోని యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ అవసరాలను అది తీరుస్తుంది.

పీఎంకేవీవై 4.0 ద్వారా నైపుణ్య భారత్ను కేంద్ర ప్రభుత్వం పునఃప్రారంభిస్తోందని, పరిశ్రమల్లో ఉద్యోగాలు సంపాదించేలా మేఘాలయలో దాదాపు 50,000 మంది యువతకు భవిష్యత్ సంసిద్ధత నైపుణ్యాలలో ఇది శిక్షణ ఇస్తుందని మంత్రి వివరించారు. ''యువ భారతీయుల కోసం భవిష్యత్ ఆశయాలు, ఆకాంక్షలతో ప్రధాని నరేంద్ర మోదీ కొత్త భారతదేశాన్ని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం అనేక అవకాశాలు అందుబాటులో ఉన్నాయి. ఆ అవకాశాలను సద్వినియోగం చేసుకోవడానికి నైపుణ్యాలు అతి ముఖ్యం. శ్రేయస్సును అందించే కొత్త పాస్పోర్ట్ నైపుణ్యాలు శ్రీ రాజీవ్ చంద్రశేఖర్ చెప్పారు. పీఎంకేవీవై 4.0 కింద, నైపుణ్యాభివృద్ధి ఉ యువపారిశ్రామికత్వం మంత్రిత్వ శాఖ ఆమోదించిన కోర్సుల్లో త్రిపురలో 60,000 మంది, నాగాలాండ్లో 35,000 మంది యువతకు నైపుణ్యం కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

మేఘాలయలో 2 రోజులుగా అధికారిక పర్యటనలో ఉన్న కేంద్ర మంత్రి శ్రీ రాజీవ్ చంద్రశేఖర్ ఈ రాత్రి ఢిల్లీకి తిరిగి రానున్నారు.

# తెలంగాణలో అధికారం కోసం బీజేపీ నయా స్కెచ్!

హైదరాబాద్ జనవరి 14 (ఎక్స్ ప్రెస్ );ఎలాగైనా సరే తెలంగాణలో అధికారం సంపాదించాలని బీజేపీ స్కెచ్ గీస్తోంది. తమ చేతికి మట్టి అంటకుండా కేసీఆర్ ను కూలదోయాలని చూస్తోంది. ఇప్పటికే బీజేపీ ఏజెంట్లను పంపి కొనుగోలు యత్నాలు బెడిసికొట్టడంతో రాజకీయంగా దెబ్బకొట్టాలని చూస్తోంది. ఈ క్రమంలోనే ఏపీకి పరిమితమైన చంద్రబాబు మళ్లీ వచ్చి ఖమ్మంలో సభ పెట్టడం.. ఢిల్లీ వెళ్లి షర్మిల అమిత్ షాతో భేటి కావడం.. ఇలా పలు రకాల పరిణామాలు తెరవెనుక జరుగుతున్నాయి. తెలంగాణలో బీజేపీ నయా స్కెచ్ గీస్తున్నట్టు తెలుస్తోంది.ప్రత్యక్షంగానైనా.. పరోక్షంగానైనా తెలంగాణలో బీజేపీకి సహాయ సహకారాలు అందించేందుకు బీజేపీ జనసేన రెడీగా ఉన్నాయి. ఈ మూడు పార్టీలు బీజేపీని తెలంగాణలో గెలిపించేందుకు కలిసి సాగాలని ప్లాన్ చేసినట్టు సమాచారం.ఇప్పటికే ఏపీలో టీడీపీ+జనసేన పొత్తు ఖాయమన్న సూచనలు కనిపిస్తున్నాయి. అయితే బీజేపీని కూడా ఇందులో కలుపుకుపోవాలని పవన్ భావిస్తున్నారు. వైసీపీ వ్యతిరేక ఓటు చీలనివ్వకూడదంటే ఇది తప్ప మార్గం లేదని భావిస్తున్నారు. అందుకే ముందుగా జరిగే తెలంగాణ అసెంబ్లీ ఈ ఎన్నికల్లో ఈ ముగ్గురు కూటమి కలిసి సాగాలా? లేక విడివిడిగానే అవగాహనతో ముందుకెళ్లాలా? అని ఆలోచిస్తోంది.

జనసేనటీడీపీ బీజేపీ త్రయం తెలంగాణలో ఎన్నికలకు వెళ్తే విజయావకాశాలు మెండుగా ఉంటాయనేది బీజేపీ పెద్దలు ఆలోచిస్తున్నారని సమాచారం. తరుణ్ చుగ్ కూడా ఇదే మాట అన్నాడు. బలం లేని చోట టీడీపీని ప్రయోగిస్తే తమకు లాభిస్తుందని ఆయన ఆలోచిస్తున్నారట.. హైదరాబాద్ నగరం ఖమ్మం నల్గొండలోని టీడీపీ ఓటు బ్యాంకుతో పాటు పవన్ ఇమేజ్ కలిసొస్తుందని బీజేపీ నేతలు భావిస్తున్నారు. తెలంగాణలో పునర్వైభవం కోసం పనిచేస్తున్న టీడీపీ కూడా ఈ అవకాశాన్ని వదులుకోకూడదని భావిస్తోంది. అయితే టీడీపీతో కలిస్తే గత సారి కాంగ్రెస్ ను దెబ్బతీసినట్టే బీజేపీని కేసీఆర్ చావుదెబ్బతీస్తారు. ఆ భయం ఉంది కాబట్టే తెలంగాణ బీజేపీ నేతలు.. అసలు చంద్రబాబుతో పొత్తు వద్దు అంటున్నారు.అయితే పొత్తు లేకుండా విడివిడిగా పోటీచేసి ఎన్నికలయ్యాక సీట్లు తగ్గితే బీజేపీకి మద్దతు ఇచ్చేలా చంద్రబాబును ఒప్పించాలని చూస్తున్నారు. చంద్రబాబు కూడా తనకు ఏపీలో అధికారం కోసం తెలంగాణలో బీజేపీకి సహకరించడానికి అన్ని విధాలా రెడీ అయ్యారు. ఇప్పటికే ఖమ్మం సహా సభలు నిర్వహించి టీడీపీని లేపడానికి పూనుకున్నారు.తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ఈ మూడు పార్టీలు కలిసి సాగాలని ఓ అంచనాకు వచ్చినట్టు సమాచారం. ప్రధానంగా బీజేపీకి దక్షిణ తెలంగాణతోపాటు ఖమ్మం జిల్లాలో పెద్దగా బలం లేదు. అభ్యర్థులు లేరు. ఆశ్చర్యకరంగా ఇక్కడ కనుమరుగైన టీడీపీ బాగా బలం ఉంది. అందుకే ఇటీవల తెలంగాణ బీజేపీ ఇన్చార్జ్ తరుణ్ చుగ్ వ్యాఖ్యలు అందుకు బలం చేకూర్చుతున్నాయి.

# ఉత్తరాది రాష్ట్రాలను కప్పేసిన మంచుదుప్పటి

### -బద్రినాథ్ ఆలయ పరిసరాల్లో కనుచూపుమేర పరుచుకున్న హిమపాతం

హిమాచల్ ప్రదేశ్ జనవరి 14 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ఉత్తరాది రాష్ట్రాలను మంచుదుప్పటి కప్పేసింది. ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్లోని పలు ప్రాంతాల్లో భారీగా మంచు కురుస్తోంది. ఉత్తరాఖండ్లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన బద్రినాథ్ ఆలయాన్ని మంచుదుప్పటి కప్పేసింది. ఆలయ పరిసరాల్లో కనుచూపుమేర హిమపాతం పరుచుకుంది. చమోలీ జిల్లాలోని పలు ప్రాంతాలు మంచు గుప్పిట్లో చిక్కుకున్నాయి.

జోషీమఠ్ తదితర ప్రాంతాల్లో భారీగా మంచు కురుస్తోంది.హిమాచల్ ప్రదేశ్లోనూ ఉష్ణోగ్రతలు భారీగా పతనమవుతున్నాయి. దీంతో ఆయా ప్రాంతాల్లో మంచు దట్టంగా కురుస్తోంది. ఇండ్లను, రోడ్లను పూర్తిగా మంచు కప్పేసింది. సిమ్లా, మనాలీలోని పలు ప్రాంతాల్లో శ్వేత వర్షం అలుముకొంది. ముఖ్యంగా నరకంద ప్రాంతంలో పరిస్థితి దారుణంగా ఉంది. ఇండ్లు, కార్లపై మంచు పేరుకుపోయింది. అక్కడ రహదారిని హిమపాతం ముంచెత్తింది. రోడ్డుకు ఇరువైపులా భారీగా మంచు పేరుకుపోయింది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు జమ్మూ కాశ్మీర్లోనూ భారీగా మంచు కురుస్తోంది. ఇందుకు సంబంధించిన దృశ్యాలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి.

# ఏపీలో జోరుగా కోడిపందేలు ప్రారంభం

అమరావతి: జనవరి 14:ఆంధ్రప్రదేశ్లో సంక్రాంతి పండుగ సందర్భంగా ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి . మూడు రోజుల పాటు నిర్వహించుకునే పండుగ తొలిరోజు శనివారం తెల్లవారుజాము నుంచే తమ ఇళ్ల ఎదుట భోగి మంటలు వేసి జరుపుకున్నారు. యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని భోగి మంటల చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతూ ఉల్లాసంగా గడిపారు. మరోవైపు కోట్లాది రూపాయలు చేతులు మారే కోడి పందేలు సైతం పలు జిల్లాలో ప్రారంభమయ్యాయి. ఇందుకోసం నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తి చేయగా శనివారం ఉదయం పందేలను తిలకించడానికి పెద్ద ఎత్తున తరలివచ్చారు.

తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి ,ఏలూరి జిల్లాలో కోడి పందేలు ప్రారంభమయ్యాయి. కృష్ణా జిల్లా గన్నవరం, గుడివాడ, కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం జార్జిపేటలో,కాకినాడ నగరం, జగ్గంపేట, పెద్దాపురం,పిఠాపురపం, గొల్లప్రోలు, తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు ,నిడదవోలు, గోపాలపురం, ఉండ్రాజవరం, పెరవలి, నంద్యాల తదితర మండలాల్లోనూ పందేలకు ఏర్పాట్లు పూర్తిచేశారు.

ఈ కోడి పందేలను తిలకించడానికి , కర్నాటక, తమిళనాడు, ఒడిశా, తెలంగాణ తదితర రాష్ట్రాల నుంచి ఇప్పటికే పలువురు ఆయా ప్రాంతాలకు చేరుకున్నారు. భీమవరం, ఉండి ప్రాంతాల్లో కొన్ని బరుల వద్ద మహిళల కోసం నిర్వాహకులు ప్రత్యేకంగా గ్యాలరీలు ఏర్పాటు చేశారు.

# రెండు రోజుల్లో పంతంగి టోల్ప్లాజాను దాటిన లక్షా 20 వేలకు పైగా వాహనాలు

హైదరాబాద్ జనవరి 14 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: సంక్రాంతి పండుగ నేపథ్యంలో పట్నంవాసులు పల్లెబాటపట్టారు. దీంతో యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోని పంతంగి టోల్ప్లాజాకి వాహనాల తాకిడీ భారీగా పెరిగింది. రెండు రోజుల్లోనే లక్షా 20 వేలకు పైగా వాహనాలు టోల్గేట్ దాటాయి. గురు, శుక్రవారాల్లో రాత్రి 10 గంటల నుంచి తెల్లవారుజామున 1 గంటల వరకు పంతంగి, బీబీనగర్ టోల్ప్లాజా మీదుగా పయణించిన వాహనాల సంఖ్యను రాచకొండ ట్రాఫిక్ పోలీసులు విడుదల చేశారు. హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై ఉన్న పంతంగి టోల్ప్లాజా వద్ద ఈ నెల 12న మొత్తం 56,595 వాహనాలు పాస్అయ్యాయి. ఇందులో 42,844 కార్లు ఉండగా 1,300 ఆర్టీసీ బస్సులు, 4,913 ప్రైవేట్ బస్సులు, 7,538 గూడ్స్, ఇతర వాహనాలు ఉన్నాయని తెలిపారు. ఇక శుక్రవారం రాత్రి (13/01/2023) మొత్తం 67,577 వాహనాలు టోల్ప్లాజా మీదుగా పయణించాయని చెప్పారు. ఇందులో 53,561 కార్లు, 1,851 ఆర్టీసీ బస్సులు, 4,906 ప్రైవేట్ బస్సులు, 7,259 ఇతర వాహనాలు ఉన్నాయి.కాగా, హైదరాబాద్-వరంగల్ హైవేపై ఉన్న బీబీనగర్ టోల్గేట్ మీదుగా శుక్రవారం రాత్రి నుంచి శనివారం ఉదయం 1 గంటవరకు మొత్తం 25231 వాహనాలు పయణించాయని తెలిపారు. ఇందులో 17844 కార్లు, 872 బస్సులు, వరంగల్ వైపు నుంచి హైదరాబాద్కు మొత్తం 13,334 వాహనాలు వెళ్లాయని చెప్పారు.

# 10లక్షల ఉద్యోగాలను భర్తీ చేయడమే లక్ష్యం.. కిషన్ రెడ్డి

హైదరాబాద్, జనవరి 14: ఈనెల 20న అపాయింట్ మెంట్ లెటర్లు ఇస్తామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఇప్పటికే రెండు దఫాలుగా ఉద్యోగాలను భర్తీ చేశామన్నారు. రేపు ఉదయం 9గంటలకు వందే భారత్ రైలు ప్రారంభిస్తామన్నారు. వందే భారత్ రైలు ప్రారంభోత్సవానికి సీఎం కేసీఆర్ వస్తారని ఆశిస్తున్నామన్నారు. ప్రతినెలా లక్ష వరకు ఉద్యోగాలు భర్తీ చేస్తున్నామన్నారు. 10లక్షల ఉద్యోగాలను భర్తీ చేయడమే లక్ష్యమన్నారు.

# 900 గ్రామాలలోని 18 లక్షల మందికి బొగ్గు గనుల నీరుతో ప్రయోజనం
## బొగ్గు/ లిగ్నైట్ పి.ఎస్.యుల ద్వారా గ్రీనింగ్ డ్రైవ్ను పెంచడమైంది

న్యూఢిల్లీ, జనవరి 14:బొగ్గు మంత్రిత్వ శాఖ నిర్దేశించిన ప్రకారం బొగ్గు/ లిగ్నైట్ రంగంలోని ప్రభుత్వ రంగ సంస్థలు గనుల నుండి వెలువడే నీటిని పరిరక్షణ మరియు సమర్థవంతంగా వినియోగం గురించి అనేక చర్యలు చేపడుతున్నాయి, గనులు ఉన్న పరివాహక ప్రాంతాలకు ఆయా గనుల ద్వారా వెలువడే నీటిని తాగడం, నీటిపారుదల వినియోగాల కోసం సరఫరా చేస్తున్నారు. బొగ్గు/ లిగ్నైట్ పీఎస్యులకు చెందిన నిరుపయోగంగా ఉన్న గనుల ఖాళీలలో లభ్యమయ్యే నీటిని బొగ్గు గనుల ప్రాంతాలకు సమీపంలోని 900 గ్రామాలలో నివసిస్తున్న సుమారు 18 లక్షల మంది ప్రజలకు ప్రయోజనం చేకూరుస్తున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో, బొగ్గు/లిగ్నైట్ పీఎస్యులు కమ్యూనిటీ ఉపయోగం కోసం దాదాపు 4000 ఎల్.కె.ఎల్. గని నీటిని సరఫరా చేయాలని ప్రణాళికను రూపొందించాయి చేశాయి, వీటిలో డిసెంబర్ 2022 వరకు 2788 ఎల్.కె.ఎల్. గని నీరు సరఫరా చేయబడింది. ఇందులో నుండి 881 ఎల్.కె.ఎల్. నీరు తాగడానికి సహా గృహావసరాలకు ఉపయోగించబడింది. గని నీటి లబ్దిదారులు ఎక్కువగా గిరిజనులు మరియు మారుమూల ప్రాంతాల్లో నివసించే వారు. ప్రభుత్వ జలశక్తి అభియాన్ నీటి సంరక్షణ ప్రయత్నానికి అనుగుణంగా ఈ చర్యలు తీసుకోవడం జరుగుతోంది. 2022-23లో కోల్ ఇండియా లిమిటెడ్ (సీఐఎల్) ఇప్పటికే 1510 హెక్టార్ల వార్షిక ప్లాంటేషన్ లక్ష్యాన్ని అధిగమించింది, దాని గ్రీన్ కవర్ కార్యక్రమం కింద డిసెంబరు ముగింపు నాటికి దీనిని 1600 హెక్టార్లకు పెంచింది. సీఐఎల్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో డిసెంబర్ 2022 వరకు 31 లక్షల మొక్కలను నాటింది. గని లీజు ప్రాంతంలో గత ఐదు సంవత్సరాల కాలంలో 4392 హెక్టార్లలో చేపట్టిన హరితహారం కార్యక్రమాలు సంవత్సరానికి 2.2 ఎల్టీ కార్బన్ సింక్ సంభావ్యతను సృష్టించాయి. బొగ్గు/లిగ్నైట్ పీఎస్యులు డిసెంబరు 2022 వరకు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దాదాపు 2230 హెక్టార్ల భూమిలో ప్లాంటేషన్, దాదాపు 360 హెక్టార్లలో గడ్డిని పెంపకం చేపట్టింది. డ్రోన్ల ద్వారా సీడ్ కాస్టింగ్, సీడ్ బాల్ ప్లాంటేషన్, మియావాకీ ప్లాంటేషన్ వంటి కొత్త పద్ధతులను వివిధ గనులలో ఉపయోగిస్తూ ప్లాంటేషన్ అమలు చేయబడుతోంది. మైనింగ్ చేయబడిన ప్రాంతాలు, ఓవర్బర్డెన్ డంప్లు మరియు ఇతర మైనింగ్ చెదిరిన ప్రాంతాలు క్రియాశీల మైనింగ్ జోన్ల నుండి వెంటనే తొలగించబతాయి. ఈ అడవుల పెంపకం కార్యకలాపాలు, గ్రీన్ బెల్ట్ అభివృద్ధి పనులు కూడా కార్బన్ సింక్లను సృష్టిస్తున్నాయి. దట్టమైన చెట్ల కవరేజ్ వాయు కాలుష్యాన్ని నియంత్రించడంలో సహాయపడుతోంది, ఇవి మైనింగ్ కార్యకలాపాల సమయంలో విడుదలయ్యే సస్పెండ్ చేయబడిన ధూళి కణాలు విస్తరించకుండా నిర్బంధిస్తుంది.

# వాయిస్ ఆఫ్ గ్లోబల్ సౌత్ సమ్మిట్ పర్యావరణ మంత్రుల సెషన్

న్యూఢిల్లీ, జనవరి 14:రెండు రోజుల "వాయిస్ ఆఫ్ గ్లోబల్ సౌత్ సమ్మిట్" లో భాగంగా పర్యావరణ మంత్రుల సెషన్ వర్చువల్గా నిన్న జరిగింది. సమ్మిట్ యొక్క అంశం "పర్యావరణ అనుకూల జీవనశైలితో వృద్ధిని సమతుల్యం చేయడం". గ్లోబల్ సౌత్లోని వద్నాలుగు దేశాల మంత్రులు ఈ సెషన్లో పాల్గొన్నారు.

కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల శాఖ మంత్రి శ్రీ భూపేందర్ యాదవ్ సమావేశంలో ప్రారంభోపన్యాసం చేశారు. శ్రీ యాదవ్ తన ప్రసంగంలో అసమానతలను తగ్గించడానికి మరియు ప్రజల జీవన ప్రమాణాల సాధికారత మరియు మెరుగుదలకు దోహదపడే సమ్మిళిత మరియు స్థిరమైన విధానాలను అభివృద్ధి చేయవలసిన అవసరం ఉందని అన్నారు. వివిధ అంతర్జాతీయ వేదికలపై వాతావరణ మార్పు మరియు పర్యావరణ సమస్యతో వ్యవహరించడంలో గ్లోబల్ సౌత్కు మద్దతు ఇవ్వడంలో మరియు తన వాణిని వినిపించడంలో భారతదేశ పాత్రను ఆయన ప్రస్తావించారు.

అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఆర్థిక మరియు సాంకేతిక సహాయాన్ని అందించడంలో అభివృద్ధి చెందిన దేశాల పాత్రను శ్రీ యాదవ్ హైలైట్ చేశారు.

వాతావరణ మార్పుల కారణంగా చిన్న ద్వీప అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాలు (ఎస్ఐడిఎస్) దేశాలు ఎదుర్కొంటున్న సమస్యలు మరియు ఈ విషయంలో భారతదేశం చేపట్టిన కోయలిషన్ ఫర్ డిజాస్టర్ రెసిలెంట్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ (సిడిఆర్ఐ), ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫర్ రెసిలెంట్ ఐలాండ్ స్టేట్స్ (ఐఆర్ఐఎస్), ఇంటర్నేషనల్ సోలార్ అలయన్స్ (ఐఎస్ఏ) మొదలైన వాటిని కూడా ప్రస్తావించారు. సంస్థాగత యంత్రాంగం ద్వారా ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కోవడంలో భారతదేశం యొక్క అనుభవం కూడా హైలైట్ చేయబడింది. జీ20 ప్రెసిడెన్సీ మరియు బ్లూ ఎకానమీ, వృత్తాకార ఆర్థిక వ్యవస్థ మరియు భూమి పునరుద్ధరణ అంశాలను గ్లోబల్ సౌత్ మంత్రులకు ప్రస్తావించారు.

ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో పర్యావరణ అనుకూల చర్యలు (లైఫ్ చర్యలు) మన ఉమ్మడి మరియు ఏకైక ప్రపంచాన్ని రక్షించడంలో గణనీయమైన సానుకూల సహకారాన్ని అందించగలవని కేంద్ర పర్యావరణ మంత్రి నొక్కి చెప్పారు. వాతావరణ మార్పుల ప్రపంచ సమస్యను పరిష్కరించడంలో మిషన్ లైఫ్ (పర్యావరణానికి జీవనశైలి) ప్రాముఖ్యతను ఆయన హైలైట్ చేశారు.

స్మాల్ ఐలాండ్ డెవలపింగ్ స్టేట్స్ (ఎస్ఐడిఎస్) ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను గ్లోబల్ సౌత్ మంత్రులు లేవనెత్తారు. ఆహార భద్రత, సముద్ర మట్టం పెరుగుదల, తీర కోత, కోవిడ్ 19 మహమ్మారి కారణంగా ఆర్థిక మాంద్యం వంటివి వారు లేవనెత్తిన కొన్ని సాధారణ సమస్యలు. అభివృద్ధి చెందుతున్న తీర దేశాలు వాతావరణ మార్పుల యొక్క విపత్తు ప్రభావాలను కూడా పేర్కొన్నాయి. అనేక అభివృద్ధి చెందుతున్న దేశాలు వాతావరణ మార్పులను పరిష్కరించడానికి తాము అభివృద్ధి చేస్తున్న అనుసరణ విధానాల పాత్రను హైలైట్ చేశాయి. హరిత శక్తి వినియోగం, పునరుత్పాదక శక్తి, వృత్తాకార ఆర్థిక వ్యవస్థ, స్థిరమైన అభివృద్ధి, జీవవైవిధ్య పరిరక్షణ అభివృద్ధి చెందుతున్న దక్షిణాది పేర్కొన్న కొన్ని సాధారణ ప్రయత్నాలను వివరించారు. అనేక దేశాలు తమ జాతీయంగా నిర్ణయించబడిన సహకారాలు (ఎన్డిసి) లక్ష్యాలను మరియు గ్రీన్హౌస్ వాయువులను తగ్గించే కార్యక్రమాలను హైలైట్ చేశాయి.

జీ20 అధ్యక్ష పదవిపై అన్ని దేశాలు భారతదేశాన్ని అభినందించాయి మరియు నీలి ఆర్థిక వ్యవస్థ, వృత్తాకార ఆర్థిక వ్యవస్థ మరియు భూమి క్షీణత అంశాలపై సానుకూల ఫలితాలను ఆశించాయి. వాతావరణ మార్పుల సమస్య అభివృద్ధి చెందిన లేదా అభివృద్ధి చెందుతున్న అన్ని దేశాలకు సాధారణమని, అయితే అభివృద్ధి చెందుతున్న దేశాలకు సాంకేతిక మరియు ఆర్థిక మద్దతు లేకపోవడంతో పరిష్కారం అంత సులభం కాదని మంత్రులు పేర్కొన్నారు. వాతావరణ మార్పుల సవాళ్లను ఎదుర్కోవడంలో దక్షిణ-దక్షిణ సహకారం పాత్రను వారు హైలైట్ చేశారు.

# నెల్లూరులో 'బ్రహ్మముడి' సీరియల్ తారాగణం సంక్రాంతి సంబరాలు





నెల్లూరు జనవరి 14 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );తెలుగింటి పండుగ సంక్రాంతి పండుగ పురస్కరించుకొని నెల్లూరు లో 'బ్రహ్మముడి' సీరియల్ తారాగణం సంక్రాంతి సంబరాలలలో మునిగింతేలాయి. లోగిళ్లలో ఆడపిల్లలు వేసే ముగ్గులు... వాటిపై అందంగా అలంకరించబడిన గొబ్బిళు ... హరిదాసుల కీర్తనలు... కుర్రకారును రంజిపజేసే కోడిపందాలు, గాలిపటాలు... ఎన్నో, ఎన్నెన్నో విశిష్టతలు. సంప్రదాయ వైభవానికి ప్రతీకలన్నట్లుగా ప్రతి ఇంటా సంబరాలు జరుగుతుంటాయి. ఆధునికత పేరిట ఆశలు అంతరిక్షంలో ఉన్నా, మనవైన మూలాలను గుర్తుచేసే సంక్రాంతి వస్తుందంటే సంబరాలు పండుగకు ముందుగానే ప్రారంభమైపోతుంటాయి. అచ్చ తెలుగు పల్లెల్లో కనిపించే ఈ పండుగ వైభవాన్ని సిటీజనులకు రుచి చూపడానికి స్టార్ మా ఇప్పుడు సంక్రాంతి ఫెస్టివల్ను నిజాంపెట్ లో నిర్వహించింది. శనివారం నాడు నిజాంపెట్ లో నిర్వహించిన ఈ వేడుకలలో త్వరలో స్టార్మా లో ప్రసారం కానున్న 'బ్రహ్మముడి' సీరియల్ తారాగణం సందడి చేసింది.

# మాస్టర్ ప్లాన్ు వ్యతిరేకంగా జగిత్యాలలో రైతుల నిరసన



జగిత్యాల జి,జనవరి 14: జగిత్యాల జిల్లాలో మాస్టర్ ప్లాన్ కు వ్యతిరేకంగా బాధిత రైతులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఇందులో భాగంగా నర్సింగాపూర్ లో ముగ్గులు వేసి రైతు కుటుంబాలు ఆందోళన చేపట్టాయి. పబ్లిక్, సెమీ పబ్లిక్ జోన్ నుంచి గ్రామాన్ని తీసివేయాలని రైతులు కోరుతున్నారు. పండుగ తర్వాత ఎమ్మెల్యే ఇంటిని ముట్టడిస్తామని బాధితులు హెచ్చరించారు. మరోవైపు తిమ్మాపూర్ లో భోగి మంటల్లో మాస్టర్ ప్లాన్ ఫ్లెక్సీని తగులబెట్టి నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి రీక్రియేషన్ జోన్ నుంచి తమ వ్యవసాయ భూములను తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు. అనంతరం మోతెలో అధికారులు ఏర్పాటు చేసిన పెట్టెలో రైతులు వినతిపత్రాలు వేశారు.

